కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 18, డిసెంబర్ 2025 16 పేజీలు

జగిత్యాల బ్యూరో, ప్రభాత వార్త : గ్రామపంచాయతీ ఎన్నికలు మూడో విడత ప్రశాంతంగా ముగిశాయి.మూడోదప్ప ఎన్నికలు ఆరు మండలాలలో నిర్వహించగా మొత్తం ఓటర్లు 1,71920 కాగా 1,36,917 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.అందులో పురుషులు 83, 554కాగా మహిళలు 88362 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా 89.65 శాతం పోలింగ్ నమోదు అయింది.మూడో విడతలో ధర్మపురి నియోజకవర్గంలోని 6 మండలాలు బుగ్గారం, ధర్మపురి, ఎండపెల్లి, గొల్లపెల్లి, పెగడపెల్లి, వెల్గటూర్ మండలాల్లో పోలింగ్ నిర్వహించారు.

మూడో విడత పోలింగ్.. ప్రశాంతం

ఉదయం నుండి బారువల్ తీరిన ఓటర్లు

మూడో విడతలో 113 సర్పంచులకు 860 వార్డు మెంబర్లకు ఎన్నికలు

మూడవ విడత పోలింగ్ 79.64 శాతం

మూడో విడతలు ఆరు మండలాల్లోమొత్తం 1,71,920 ఓప్లోలైనవి 1,36,917 ఓట్లు

2 లో..

మండలాల వారిగా ఓటర్లు.. నమోదు అయిన పోలింగ్ శాతం..

బుగ్గారం మండలంలో మొత్తం ఓటర్లు 17,347మంది ఉండగా, 13,496 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 77.8 శాతం నమోదు అయింది. ధర్మపురి మండలం లో మొత్తం ఓటర్లు 34,638మంది ఉండగా, 25,302 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 73.05 శాతం నమోదు అయింది. ఎండపెల్లి మండలంలో మొత్తం ఓటర్లు 22,825 మంది ఉండగా, 19,110 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 83.72 శాతం నమోదు అయింది.గొల్లపెల్లి మండలంలో మొత్తం ఓటర్లు 39,658 మంది ఉండగా, 32,065 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 80.85 శాతం నమోదు అయింది.పెగడపెల్లి మండలంలో మొత్తం ఓటర్లు 34,768 మంది ఉండగా27,855 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 80.12 శాతం నమోదు అయింది.వెల్గటూర్ మండలంలో మొత్తం ఓటర్లు 22,684 మంది ఉండగా, 19,089 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 84.15 శాతం నమోదు అయింది.కాక ఉదయం నుండి ఓటర్లు పోలింగ్ కాంద్రాల వద్దకు బారులు పోలీస్ సిబ్బంది క్యూ పద్ధతి నిర్వహించి ఓట్లు వేయించారు.

2 లో..

జిల్లాలో పోలింగ్ 79.14 శాతం

మొత్తం 1,25,324 ఓట్లలో పోలైన ఓట్లు 99,183

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త

రాజన్న సిరిసిల్ల జిల్లాలో మూడో విడత పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. సర్పంచ్ ఎన్నికలను జిల్లాలో మూడు విడతలుగా నిర్వహించగా బుధవారం చివరి దశ మూడో విడత ఎన్నికలు జరగడంతో ఎన్నికల ప్రక్రియ ముగిసింది. ఇప్పటికే జిల్లాలో మొదటి విడత ఈనెల 11న, రెండో విడత ఈనెల 14న నిర్వహించారు. జిల్లాలో జరిగిన పంచాయతీ ఎన్నికలకు పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించి ఎలాంటి సంఘటనలు

2 లో..

నిరాయుధులైన మావోయిస్టుల అరెస్టును ఖండించండి

భారత కమ్యూనిస్టు (మావోయిస్టు) తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి.. జగన్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

రాష్ట్రంలో ప్రత్యేక్షంగా, పరోక్షంగా ఇన్‌ఫార్మర్ వ్యవస్థను ఏర్పాటు చేసుకున్న ప్రభుత్వం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని సిర్పూర్ మండలం కకర్‌బుడ్డి, బాబ్జీపేట గ్రామాల సరిహద్దుల్లో మంగళవారం ఒక ప్రదేశంలో నిరాయుదులుగా ఉన్న 16మంది మావోయిస్టులను అదుపులోకి పోలీసులు అదుపులోకి తీసుకోవడాన్ని భారత కమ్యూనిస్టు (మావోయిస్టు) తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ జగన్ బుధవారం విలేకరులకు విడుదల చేసిన ఒక ప్రకటనలో అరెస్టులను

నిరాయుదులైన మావోయిస్టుల అరెస్టును ఖండించండి..

(మొదటి పేజీ తరువాయి..)

తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న అప్రజాస్వామిక వాతావరణానికి ప్రజలు అభిష్టానికి ఈ అరెస్టులు ఎదురుదెబ్బ అని జగన్ తన లేఖలో పేర్కొన్నారు. ఇప్పటికే ఫాసిస్టు బిజెపి రూపొందించిన కగార్ (ఆఖరి పొరాటం) యుద్ధానికి మద్దతు ఇవ్వద్దని రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మావోయిస్టు పార్టీ కోరుతుంది. ఇతర ప్రతిపక్ష పార్టీలు ప్రజాసంఘాలు, తెలంగాణలో ఇటువంటి సంఘటనలు జరగకుండా ముందునుండి కొనసాగుతున్న ప్రశాంత వాతావరణాన్ని కొనసాగేందుకు వీలుగా ప్రజలు ఆందోళనలు చేపట్టాలని జగన్ తన లేఖలో పిలుపునిచ్చారు.

భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)

తెలంగాణ రాష్ట్ర కమిటీ

పత్రిక ప్రకటన తేదీ: 17.12.2025

ఆసిఫాబాద్ జిల్లాలో కొద్ది రోజుల నుండి మావోయిస్టు పార్టీ కార్యకర్తలను పట్టుకునేందుకు అక్కడి జిల్లా పోలీస్ అధికారుల ఆధేశాల మేరకు సిర్పూర్ (యు) మండలంలోని కకర్‌బుడ్డి, బాబ్జీపేట గ్రామాల సరిహద్దుల్లో నిరాయుదులుగా ఉన్న మా సహాచరులను 16మందిని అరెస్టు చేసారని, ఇందులో ఇద్దరు గ్రామస్తులు ఉన్నారని మావోయిస్టు పార్టీ లేఖలో పేర్కొంది. ప్రస్తుతం తెలంగాణలో కొనసాగుతున్న శాంతియుత వాతావరణాన్ని భంగం కల్గించేందుకు ఈ చర్యలకు పాల్పడుతున్నారని ఈ అరెస్టులను మావోయిస్టు పార్టీ ఖండిస్తుందని, ఆరెస్టు అయిన వారిని వెంటనే కోర్టులో హాజరుపర్చాలని మావోయిస్టు పార్టీ తన లేఖలో

పేర్కొంది. ఇలాంటి చర్యలను అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు ఖండించాలని, ప్రశాంత వాతవారణం కొనసాగించేందుకు ఉద్యమించాలని మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ తన లేఖలో పిలుపునిచ్చారు. కేంద్రంలోని ఆర్ఎస్ఎస్, బిజెపి ఫాసిస్టు పార్టీ కేవలం కొద్ది మంది కార్పోరేట్‌ల ప్రయోజనాల కోసం దేశంలోని మనువాద కులవ్యవస్థతో కూడిన సామాజికాన్ని నిర్మించేందుకు ప్రభుత్వ అధికారాన్ని ఉపయోగిస్తుందని, దానిలో భాగంగానే మావోయిస్టు ముక్త్ (దేశంలో ఉన్న కమ్యూనిస్టు పార్టీలను, భావాజాలలను లేకుండా చేయడం) ప్రతిపక్ష ముక్త్ లక్ష్యంతో కగార్ యుద్ధాన్ని అమలు చేస్తుందని జగన్ తన లేఖలో ఆరోపించారు. ఆర్ఎస్ఎస్, బిజెపిలు దేశంలో మనువాద కులవ్యవస్థతో కూడిన సామాజిక వ్యవస్థను నిర్మించేందుకు రూపొందించుకున్న విధానాలను కొనసాగించకూడదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మావోయిస్టు పార్టీ తన లేఖలో విజ్ఞప్తి చేసింది. ఏక్ భారత్, శ్రేష్ట్ భారత్, ఏక్ చునావ్, ఏక్ పార్టీ నినాదాలతో దేశంలోని అన్ని పార్టీలను నిర్వీర్యం, నిర్మూలన చేసే పథకంతో బిజెపి పార్టీ ముందుకు పోతున్నదని, ఎలక్షన్ కమీషన్, కోర్టులు, సిబిఐ, ఎన్ఐఏ, ఇతర రాజ్యాగ సంస్థలను వ్యవస్థలను తన కంట్రోల్‌లో పెట్టుకుని పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని పాతరేసిందని జగన్ తన లేఖలో తీవ్రంగా దుయ్యబట్టారు. దీనికి బీహార్ ఎన్నికలే తాజా ఉదాహరణ. నేడు ఆర్ఎస్ఎస్, బిజెపిలు దేశంలో అత్యంత ప్రమాదకర శక్తులుగా తయారయ్యాయని, వారు కొనసాగిస్తున్న ఆర్థిక పాలసీలు, కార్పోరేట్ల ప్రయోజనాలకు మాత్రమే ఉపయోగపడుతాయని, కొత్తగా తెస్తున్న పాలసీలు, చట్టాలు దేశంలోని ప్రజలకు, పార్టీలకు, సంఘాలకు, అన్ని వర్గాలకు రేపు ప్రమాదకరమేనని ఈసంఘటనపై ప్రజలందరూ ఏకమై ఆర్ఎస్ఎస్, బిజపిలకు వ్యతిరేకంగా పొరాడాలని మావోయిస్టు రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ తన లేఖలో పిలుపునిచ్చారు.

మూడో విడత పోలింగ్ ప్రశాంతం

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

పటిష్టమైన బందోబస్తు మధ్య

కొనసాగుతున్న కౌంటింగ్ ప్రక్రియ

కొత్తగూడెం, డిసెంబర్ 17 ప్రభాతవార్త:

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు, నిబంధనల మేరకు జిల్లాలో నిర్వహించిన మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో, ప్రజాస్వామ్య స్ఫూర్తితో విజయవంతంగా పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. జిల్లా యంత్రాంగం ముందస్తుగా చేపట్టిన విస్తృత ఏర్పాట్లు, భద్రతా చర్యల కారణంగా పోలింగ్ రోజున ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోలేదని ఆయన స్పష్టం చేశారు. ఈ మూడో విడత ఎన్నికలలో భాగంగా జిల్లాలోని అల్లపల్లి, గుండాల, జూలూరుపాడు, లక్ష్మీదేవిపల్లి, సుజాతానగర్, టేకులపల్లి, యెల్లందు మండలాలలో పోలింగ్ నిర్వహించబడింది. జిల్లాలో మొత్తం 1,75,074 మంది ఓటర్లు నమోదు కాగా, పోలింగ్ ముగిసే సమయానికి 1,48,230 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో జిల్లాలో మొత్తం 84.67 శాతం పోలింగ్ నమోదైనట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు. పోలింగ్ ప్రారంభమైన ఉదయం నుంచే ఓటర్లు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు హాజరయ్యారని తెలిపారు. ఉదయం 9.00 గంటల వరకు జిల్లావ్యాప్తంగా 37,231 ఓట్లు పోలవగా ఇది 21.27 శాతం పోలింగ్‌గా నమోదైందని, ఉదయం 11.00 గంటల వరకు 1,09,155 ఓట్లు పోలై 62.35 శాతం పోలింగ్ నమోదైందని చెప్పారు. మధ్యాహ్నం 1.00 గంటల వరకు మొత్తం 1,41,176 ఓట్లు పోలై 80.64 శాతం పోలింగ్ నమోదు కాగా, క్లోజ్

ఆఫ్ పోలింగ్ సమయానికి మొత్తం 1,48,230 ఓట్లు పోలై 84.67 శాతం పోలింగ్‌తో ఎన్నికలు ముగిశాయని కలెక్టర్ వివరించారు. మండలాల వారీగా పోలింగ్ శాతం పరిశీలిస్తే అల్లపల్లి మండలంలో 88.09 శాతం, గుండాల మండలంలో 86.25 శాతం, జూలూరుపాడు మండలంలో 88.71 శాతం, లక్ష్మీదేవిపల్లి మండలంలో 80.86 శాతం, సుజాతానగర్ మండలంలో 89.32 శాతం, టేకులపల్లి మండలంలో 86.47 శాతం, యెల్లందు మండలంలో 80.65 శాతం పోలింగ్ నమోదైందని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ముగిసిన అనంతరం ఎన్నికల సామగ్రి మరియు బ్యాలెట్ పేపర్లను అత్యంత కట్టుదిట్టమైన భద్రత మధ్యగా సంబంధిత కౌంటింగ్ కేంద్రాలకు తరలించామని, ప్రస్తుతం కౌంటింగ్ ప్రక్రియ పోలీసు శాఖ, ఎన్నికల అధికారుల సమన్వయంతో పటిష్టమైన బందోబస్తు మధ్య సజావుగా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియ పూర్తయిన అనంతరం ఉపయోగించిన ఎన్నికల సామగ్రి, బ్యాలెట్ పేపర్లు, సంబంధిత రికార్డులు అన్నింటినీ నిబంధనల ప్రకారం సీల్ చేసి స్ట్రాంగ్ రూమ్‌కు తరలించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు.

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

తుది విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా టేకులపల్లి మండలం అనిశెట్టిపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు. పోలింగ్ ప్రక్రియను సమగ్రంగా పర్యవేక్షి స్తూ, ఓటింగ్ సజావుగా జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన బ్యాలట్ పేపర్లు, సీలింగ్ విధానం, ఓటర్ల రిజిస్టర్, పోలింగ్ సిబ్బంది హాజరు తదితర అంశాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన మౌలిక వసతులు త్రాగునీరు, ర్యాంప్ వంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయా అనే విషయాన్ని పరిశీలించి, అవసరమైన సూచనలు ఇచ్చారు. పోలింగ్ సిబ్బందితో మాట్లాడిన జిల్లా కలెక్టర్, రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని, ఎన్నికల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో జరగేలా చూడాలని ఆదేశించారు. సమస్యాత్మక పరిస్థితులు తలెత్తకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని, ఏ చిన్న లోపం కనిపించినా వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా తుది విడత గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో సంబంధిత ఎన్నికల అధికారులు, మండల స్థాయి అధికారులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

మూడో విడత ఎన్నికలు ప్రశాంతం

(మొదటి పేజీ తరువాయి..)

కాగా ఈ మూడవ ద ఫాలో నిర్వహించిన ఎన్నికలలో 1306 మంది ప్రిసైడింగ్ ఆఫీసర్లు 1706 మంది అసిస్టెంట్ ప్రొసీడింగ్ ఆఫీసర్లు ఎన్నికల విధులలో పాల్గొన్నారు. 853 మంది పోలీస్ సిబ్బంది నిర్వహించారు. కాగా తాడేపల్లి మండలం బత్కపల్లిలో ఓట్ల లెక్కింపుల పూర్తయిన తర్వాత అభ్యంతరం తెలపడంతో హరి కౌంటింగ్ జరుగుతుంది. అలాగే వెంకటరమణ పైడిపల్లిలో కార్తీక పూరు మండలం కోటిలింగాలలో సర్పంచ్ అభ్యర్థులకు సమాన ఓట్లు రావడంతో దాసు వేసి ఒకరుని సర్పంచ్ గా ఎన్నుకున్నారు. మూడవ విడత సర్పంచ్ ఎన్నికలు ఎలాంటి ఘర్షణలు వంచనీయ సంఘటనలు జరగకుండా పూర్తి కావడంతో పోలీస్ సిబ్బందితో పాటు పలుకులు ఊపిరి పీల్చుకున్నారు.

జిల్లాలో పోలింగ్ 79.14 శాతం

(మొదటి పేజీ తరువాయి..)

చోటు చేసుకోకుండా చర్యలు తీసుకున్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల మూడో విడత ఎన్నికల పోలింగ్ 79.14 శాతం నమోదు అయింది. ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, ముస్తాబాద్, గంభీరావుపేట మండలాల్లో బుధవారం పోలింగ్ నిర్వహించారు. నాలుగు మండలాల్లో కలిపి మొత్తం 1,25,324ఓట్లు ఉండగా, 99,183పోల్ అయ్యాయి. మధ్యాహ్నం ఒంటి గంట వరకు 79.14 శాతం పోలింగ్ నమోదు అయింది. సర్పంచ్ ఓట్ల లెక్కింపు తర్వాత ఉపసర్పంచ్ లను ఎన్నుకున్నారు.మండలాల వారిగా ఓటర్లు.. నమోదు అయిన పోలింగ్ శాతం..వీర్నపల్లి మండలంలో మొత్తం ఓటర్లు 11,066 మంది ఉండగా, 9,065మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 81.92 శాతం నమోదు అయింది.ముస్తాబాద్ మండలంలో మొత్తం ఓటర్లు 37,711 మంది ఉండగా, 30,434 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 80.70 శాతం నమోదు అయింది.గంభీరావుపేట మండలంలో మొత్తం ఓటర్లు 36,135 మంది ఉండగా, 28,816మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 79.75 శాతం నమోదు అయింది.ఎల్లారెడ్డిపేట మండలంలో మొత్తం ఓటర్లు 40,412 మంది ఉండగా, 30,868 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 76.38 శాతం నమోదు అయింది.

ఐ ఎల్ పి ఏ రాష్ట్ర న్యాయవాదుల సదస్సుకు జడ్జీలకు ఆహ్వానం

కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 17 ప్రభాతవార్త:

ఈనెల 20వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగూడెం క్లబ్బులో జరగబోయే ఇండియన్ లాయర్స్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర న్యాయవాదుల సదస్సుకు జిల్లా కన్వీనర్ గోపికృష్ణ బుధవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్, అదనపు జిల్లా జడ్జి ఎస్.సరిత, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కే.కిరణ్ కుమార్, అదనపు సీనియర్ జడ్జి కర్ణాటి కవిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎ.సుచరిత, రెండవ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ బి.రవికుమార్ మూడవ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ వనం వినయ్ కుమార్, స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు లను శనివారం జరగబోయే సమావేశానికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సుంకర భానుప్రియ , పట్టుపల్లి నిరంజన్ రావు,అంబటి రమేష్, ఎండి సాధిక్ పాషా ,ఎర్రపాటి కృష్ణ , వి .హరి, ఎర్ర కామేష్, విజయ్ తదితరులు ఆహ్వానించిన వారిలో ఉన్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ

కొత్తగూడెం క్రైమ్, డిసెంబర్ 17 ప్రభాతవార్త:

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించి అక్కడ పరిస్థితులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పరిశీలించారు. జిల్లాలో పంచాయితీ ఎన్నికల మూడో విడత పోలింగ్ లో భాగంగా జూలూరుపాడు మండలం పాఎ కొల్లు, సుజాతనగర్ మండలం సర్వారం, లక్ష్మీదేవిపల్లి మండలం చాత కొండ, టేకులపల్లి, దాసుతండా పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ విధులలో ఉన్న పోలింగ్ అధికారులు,పోలీస్ అధికారులు,సిబ్బందికి ఎస్పీ పలు సూచనలు చేశారు.పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగేలా అధికారులంతా అప్రమత్తతో పనిచేయాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై ఎన్నికల నియమావళి ఉల్లంఘన క్రింద కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహరించాలని అన్నారు.ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.కౌంటింగ్ ప్రక్రియ ముగిసే వరకు అధికారులంతా బాధ్యతగా తమ విధులను నిర్వర్తించాలని తెలిపారు.

ఉపాధి హామీ పథకం పేరు మార్చవద్దు

ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలి

కాంగ్రెస్ హయాంలోనే నూతన పథకాలు ప్రవేశపెట్టాం

ఆ పథకాలతోనే దేశంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి

కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి అధిక నిధులు కేటాయించి..మెరుగు పరచాలి

మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమ కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టిందని అందులో పని ఆహారం పథకం పేరు కేంద్రం మార్చాలనడం సరికాదని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి సీసీ అధ్యక్షుడు గాజంగి నందయ్య తో కలసి బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూగతంలో కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగాఉపాధి హామీ చట్టం..సమాచార హక్కు చట్టం..ఆహార భద్రత చట్టం..విద్యా హక్కు చట్టం యూపీఏ ప్రభుత్వం పథకం ప్రవేశపెట్టింది అన్నారు.ఉపాధి హామీ పథకం పని దినాలు పెంచటం పై హర్షం వ్యక్తం చేస్తున్నాం అన్నారు.గ్రామీణ ప్రాంతంలో ప్రతి అభివృద్ధి కార్యక్రమానికి ఉపాధి నిధులు ఆదారం అయ్యాయి అన్నారు.వికసిత భారత్ కువికసిత శ్రీరామ్ అని పేరు పెట్టండి అన్నారు అవినీతిని నిలువరించేందుకు, పారదర్శకత కోసం సమాచార హక్కు చట్టం..నిరుపేద వర్గాల ప్రజలు ఆకలితో అలమటించకూడదని ఆహార భద్రత చట్టం..విద్య ప్రాధాన్యతను గుర్తించి విద్యా హక్కు చట్టాన్ని, గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పించాలని ఉపాధి హామీ చట్టాన్ని యూపీ ఏ ప్రభుత్వం ప్రవేశ పెట్టింది అన్నారు.సోనియా గాంధీ ఆలోచన, మన్మోహన సింగ్ దార్శనికత తో జాతిపిత మహాత్మ గాంధీ పేరిట జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గా నామకరణం చేశారు అన్నారు గ్రామీణ ప్రాంత ప్రజలకు పని కల్పించేందుకు ఉపాధి హామీ చట్టం రూపొందించారు అన్నారు.స్వాతంత్ర్యం కోసం అహింసాయుతంగా పోరాటం చేసిన మహాత్మ గాంధీ స్మరించుకోవడం అందరి బాధ్యత అన్నారు రెండు దశాబ్దాల కాలంలో ఉపాధి కల్పించడంతోపాటు, ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతంలో చేపట్టే ప్రతి అభివృద్ధి పని ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టారు అన్నారు హరిత హారం గుంతలు తీయడం, వైకుంఠ ధామాలు, రైతు వేదికలు, డంపింగ్ యార్డులు, పాఠశాలల్లో టాయిలెట్స్, అంగన్వాడీ భవనల నిర్మాణాలు, గ్రామ పంచాయతీ భవన్ నిర్మాణాలు అన్ని ఉపాధి హామీ పథకం నిధులే ఆధారం అన్నారు.ఉపాధి హామీ పథకం దేశ ప్రజల గుండెల్లో నిలిచిపోయింది అన్నారు గతంలో 100 రోజులు పని దినాలు కల్పించారు.. ప్రస్తుతం 125 దినాలు గా పెంచటం పై హర్షం ప్రకటిస్తున్నాం అన్నారు గతంలో వ్యవసాయ రంగానికి కూడా ఉపాధి హామీ అనుసంధానం చేయాలని విజ్ఞప్తి చేశాను అనుసంధానం చేస్తే బాగుంటది అని పేర్కొన్నారుఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుబంధం చేయడంతో కూలీలకు పని లభించడంతో పాటు, రైతులకు మేలు జరుగుతుంది అన్నారు వ్యవసాయానికి అనుసంధానం చేసి ఉపాధి హామీ పథకానికి మార్పులు చేసి, అమలు చేయాలి అన్నారు దేశ స్వాతంత్రం కోసం మార్గదర్శనం చేసిన మహోన్నతుడు మహాత్మ గాంధీ అన్నారు ఉపాధి హామీ పథకానికి మహాత్మ గాంధీ పేరు మార్చాలనే ప్రతిపాదన సరి కాదు ఆ నిర్ణయాన్ని నిర్మించుకోవాలన్నారుకేంద్రం గతంలో ఉపాధి హామీ పథకానికి 100 శాతం నిధులు కేటాయించింది. ప్రస్తుతం కేంద్రం 60శాతం రాష్ట్రం 40 శాతం కేటాయించాలని ప్రతిపాదించడంతో రాష్ట్రాల పై భారం పెరిగి,నిధుల కొరత ఉపాధి హామీ పథకం అమలుకు ఆటంకంగా మరే ప్రమాదం ఉంది.. యూపీఏ ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకం, రాజీవ్ గాంధీ ప్రవేశపెట్టిన ఆర్థిక సంఘం నిధులు గ్రామ పంచాయతీలకు హక్కుగా లభిస్తున్నాయి.ప్రజల గుండెల్లో ఉన్న నెహ్రూ పేరు తుడిచివేయాలని మోదీకి నెహ్రూ పై ఈర్ష్య ఉండేది.ఇప్పుడు మహాత్మ గాంధీ పై పడ్డారు అన్నారు.మహాత్మ గాంధీ పేరు తొలగించి వికసిత భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అజీవిక మిషన్ గ్రామీణ గా (విబిజి రాంజీ) గా పేరు మార్చాలన్నే ప్రతిపాదన దారుణం అన్నారు.కలియుగంలో శ్రీరాముడు ప్రజలందరికీ ఆరాధ్య దైవం అన్నారు మహాత్మ గాంధీ తుది శ్వాస విడిచేటప్పుడు కూడా హే రామ్ అని ప్రాణాలు విడిచారు అన్నారు కలియుగంలో శ్రీరాముడు అంటే మహాత్మ గాంధీ అన్నారు.మేము శ్రీరాములవారి ఆరాధకులమే..జగిత్యాల జిల్లాలో కోదండ రామాలయం నిర్మాణం చేపట్టాం..వికసిత భారత్ రాముడి పాలన అనుసరిస్తుందని భావిస్తే వికసిత భారత్ కు వికసిత శ్రీరామ్ అని పేరు పెట్టండి అన్నారు మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం మరింత మెరుగు పర్చేందుకు కృషి చేయండి.. పేరు మార్చడంతో ప్రజలకు ఒనగూరే ప్రయోజనం ఏమి లేదు అన్నారు.మహాత్మ గాంధీపేరు మార్చినా చెరిగేది కాదు.. ప్రజల గుండెల్లో ఉంటుందిఅన్నారు ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు బండ శంకర్ చల్ గల్ గ్రామ సర్పంచ్ జున్ను రాజేందర్, ధరూరు గ్రామ సర్పంచ్ శీలం సురేందర్, కొత్త మోహన్ మన్సూర్ రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు

నేరాలు-దారుణాలు

కానిస్టేబుల్ ఆత్మహత్య

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలో కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకున్న ఘటన జరిగింది. కొమిరే గ్రామానికి చెందిన శివాజీ (35) సిరిస్లి జిల్లా పోలీస్ బెటాలియన్లో విధులు నిర్వహిస్తున్నాడు. తన వ్యవసాయ పొలంలో పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు సుల్తానాబాద్ ఆసుపత్రికి తరలించిన అప్పటి మతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మతునికి భార్య, కుమారుడు ఉన్నారు. శివాజీ మతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

చికిత్స పొందుతూ యువకుడు మృతి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:

స్నేహితుని పుట్టిన రోజు వేడుకలకు వెళ్తూ ప్రమాద వశాత్తు యువకుడు మృత్యువు వాడిలోకి వెళ్లిన ఘటన అందరిని కలచి వేసింది.గ్రామస్తుల సమాచారం ప్రకారం మండలంలోని రేపాక గ్రామానికి చెందిన శరత్ రెడ్డి(22) సోమవారం తన మిత్రులతో కలిసి పల్సర్ బైక్ పై రేపాక నుండి కరీంనగర్ లో తన స్నేహితుని పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొనడానికి వెళ్ళాడు.వెళ్తున్న క్రమంలో అల్గునూర్ ఈనాడు కార్యాలయం సమీపంలోప్రమాదానికిగురి కాగా తలకు బలమైన గాయమై రక్త స్రావం జరిగిందని పేర్కొన్నారు. గాయపడ్డ యువకున్ని కరీంనగర్ ప్రయివేటు హాస్పిటల్ కు చికిత్స నిమిత్తం తరలించగా వైద్యులు హైదరాబాద్ కు మెరుగైన వైద్యం కొరకు తరలించాలని సూచించగా కుటుంబ సభ్యులు హైదరాబాద్ మెడికవర్ హాస్పిటల్ కు తరలించి చికిత్స అందించారు.చికిత్స పొందుతూ యువకుడు శరత్ రెడ్డి బుధవారం మృతి చెందాడు.మృతునికి తల్లిదండ్రులు గుర్రం లావణ్య శ్రీనివాస్ రెడ్డి,అన్నయ్య చందు రెడ్డి ఉన్నారు.యువకుని మృతితో రేపాక గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది.

పంచాయతీ కార్మికురాలు గుండెపోటుతో మృతి

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త :

మండలంలోని మామిడిపల్లి గ్రామపంచాయతీలో విధులు నిర్వర్తిస్తున్న పారిశుద్ధ్య కార్మికురాలు బడుగు మల్లవ్వ(64) ఆకస్మాత్తుగా గుండెపోటు రావడంతో మృతిచెందారు. గత కొన్ని నెలల క్రితం గుండె పోటు రాగా దవాఖన వెళ్లి చికిత్స చేయించారు. ఈ క్రమంలో తిరిగి గ్రామంలో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తుంది. కాగా బుధవారం వేకువ జామున నిద్రలేచి ఛాతిలో పిప్పి వస్తుందని భర్తకు చెప్పి నిద్రిస్తున్న సమయంలో గుండెపోటు వచ్చింది. దీంతో చుట్టూ పక్కల వారు దవాఖనకు తరలించేలోగా అప్పటికే మృతిచెందింది. ఒక రోజు ముందు గ్రామంలో చెత్తబండితో చెత్త సేకరించి ఉన్నట్టుండి గుండెపోటుతో మృతిచెందడంతో గ్రామంలో విషాదం నెలకొంది. మృతురాలికి భర్త రా ములు, కూతురు ఉన్నారు. గ్రామపంచాయతీ కార్మికురాలు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. మృతురాలు నిరుపేద కుటుంబం కావడంతో ప్రభుత్వం నుంచి ఎంపీవో ఆరిఫ్, జీపీ కార్యదర్శి సతీష్ అంత్యక్రియల నిమిత్తం రూ.10వేల నగదు, అలాగే గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ పన్నాల లక్ష్మారెడ్డి, ఉపసర్పంచ్ కాసర్ల పవిత్ర, పంచాయతీ పాలకవర్గం సభ్యులతో పాటు కులస్థులు, గ్రామస్తులు చందాలు వేసి అంత్యక్రియలను నిర్వహించారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన కలెక్టర్

కాటారం, డిసెంబర్ 17, ప్రభాతవార్త

జిల్లాలో నిర్వహించిరెండో సాధారణ గ్రామ పంచాయితీ ఎన్నికల మూడో దశ పోలింగ్ విజయవంతంగా, ప్రశాంత వాతావరణంలో పూర్తయ్యిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.మూడో దశలో భాగంగా కాటారం, మహాదేవ్‌పూర్, మహముత్తారం, మల్హర్‌రావు మండలాల్లో పోలింగ్ నిర్వహించగా, ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు దశల వారీగా ఓటింగ్ శాతం పెరిగిందని ఆయన పేర్కొన్నారు.

ద్విచక్ర వాహన దారుడు మృతి

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:

మ్తండలంలోని గంగారం గ్రామంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఒకరు మృతి చెందగా ఒకరు గాయాల పాలయ్యారు క్షతగాత్రులు మండలంలోని పెగడపల్లి గ్రామానికి చెందిన వారని తెలిసింది పూర్తి వివరాలు తెలియ రాలేదు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రా మంలో బొమ్మనవేణి చంద్రయ్య (62) అబ్బాపూర్ నుండి జూలపల్లికి బండి మీద వస్తుండగా ప్రమా దవశాత్తూ కింద పడడం వలన తీవ్రగాయాలు అయ్యాయి. 108 అంబు లెన్స్‌లో సిబ్బంది ఆరె సతీష్ ఇ.ఏం.టి, పైలెట్ శ్రీనివాస్ లు ప్రథమ చికిత్స అందించి కరీంనగర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

శతాధిక వృద్ధురాలు మృతి

కోనరావుపేటరూరల్ ప్రభాతవార్త:

మండలంలోని సుద్దాల గ్రామానికి చెందిన చింతకుంట లచ్చవ్వ (103) అనే శతాధిక వృద్ధురాలు మృతి చెందింది. లచ్చవ్వ కొద్ది రోజుల వరకు తన పనులు తానే చేసుకున్నప్పటికీ, రెండు రోజులుగా చలి తీవ్రత ఎక్కువ కావడంతో లచ్చవ్వ మంచం పట్టింది. ఆరోగ్యం పూర్తిగా క్షణించడంతో బుధవారం వృద్ధురాలు మృతి చెందింది. ముగ్గురు కొడుకులు లచ్చయ్య, లింగయ్య, శంకరయ్య, ముగ్గురు కూతుర్లు నరసవ్వ, అంజవ్వ, సుశీల లు ఉన్నారు. అంతేకాకుండా లచ్చవ్వకు మునిమనవులు, ముని మనవరాళ్లు ఉన్నారు. మృతురాలకు సర్పంచ్ కుంటేలి నాగరాజు తోపాటు నాయకులు సంతాపం తెలిపారు.

తిమ్మాపూర్‌లో బాలిక అదృశ్యం.. కేసు నమోదు

చందుర్తి, ప్రభాతవార్త

చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలిక ఆదృశ్యం అయినట్లు చందుర్తి ఎస్సై రమేష్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం గ్రామానికి చెందిన లక్ష్మిఅం జయ్య అనే దంపతుల కుమార్తె మంగళవారం ఇంటి నుండి వెళ్లింది.గ్రామంలో బస్ ఎక్కి వేములవాడ వైపు వెళ్లి, తిరిగి ఇంటికి రాలేదని, బాలిక ఆచూకీ కోసం తల్లి లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్ తెలిపారు.

ఐద్వా 14వ జాతీయ మహా సభలను జయప్రదం చేయండి

ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు..తుమ్మల పద్మ

నల్గొండ రూరల్ డిసెంబర్ 17, ప్రభాతవార్త: నల్లగొండ పట్టణంలోని పానగల్లు ఒకటి, రెండు వార్డులలో మహిళల సమస్యలను అడిగి తెలుసు కుంటూ ఐద్వా జాతీయ మహా సభల గురించి ఇంటింటికి ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షు రాలు తుమ్మల పద్మ మాట్లా డుతూ.. మహిళలపై బాలి కలపై హత్యలు అత్యా చారాలు నేటికీ పెరిగి పోతున్నాయని అన్నారు. ఎన్ని చట్టాలు వచ్చినా కూడా రోజురోజుకీ అఘాయిత్యాలు పెరుగుతున్నాయని, డ్రగ్స్, మద్యం మత్తులో నేరాలు జరుగుతున్నాయని వీటిని నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని అన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలలో మహిళలకు 2500 మహాలక్ష్మి పథకం కింద ఇస్తానని చెప్పి ఇప్పటికి కూడా ఇవ్వలేదని, కళ్యాణ లక్ష్మి, తులం బంగారం లాంటి ప్రవేశపెట్టిన పథకాలను ఇప్పటివరకు ఇంప్లిమెంట్ చేయలేదన్నారు. ఆసరా పెన్షన్ 4000 ఇస్తామని ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చినారు కానీ అమలు చేయకపోవడం వలన పెరిగిన నిత్యవసర సరుకుల భారాన్ని భరించలేక ఇబ్బంది పడుతున్నారు. వెంటనే ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేసినారు. మహిళలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఆర్థికంగా వెనకబడి పోతున్నారు సరైన తిండి తినలేక గర్భిణీ స్త్రీలు రక్తహీనతకు గురవుతున్నారు. నిత్యవసర సరుకుల ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షురాలు ఆకిటి లింగమ్మ పట్టణ కమిటీ సభ్యురాలు బుజ్జమ్మ, విజయలక్ష్మి, మోనిక, జ్యోతి పాల్గొనడం జరిగింది.

మహా పడిపూజ పాల్గొన్న ఎమ్మెల్యే

ఆలేరు, డిసెంబర్ 17, ప్రభాతవార్త:

ఆలేరు పట్టణంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం లో, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్య విప్ బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ మహా పడిపూజలో పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అయ్యప్ప స్వామిని ప్రార్థించారు.కార్యక్రమం మొత్తం భక్తుల "స్వామియే శరణమయ్యప్ప" అనే శరణుఘోషతో ఆలేరు పట్టణం భక్తిమయంగా మారింది. మహా పడిపూజ విజయవంతంగా ముగిసిన సందర్భంగా నిర్వాహకులు, భక్తులు సంతృప్తి వ్యక్తం చెశారు.ఈ కార్యక్రమం లో మైల వెంకటేష్, మల్లెల శ్రీకాంత్, ఎగ్గిడి శ్రీనివాస్, రవి, కర్రె అజయ్, జహంగీర్, అఖిల్,జెట్టా సిద్దులు,చిన్నం యాదగిరి, ముదిగొండ శ్రీకాంత్, పోరల సతీష్ తదితరులు పాల్గొన్నారు

మా పాత్ర లేకుండానే ఉపసర్పంచ్ ఎన్నిక

రాజాపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త : మమ్మల్ని సంప్రదించకుండానే మా పాత్ర లేకుండానే దౌర్జన్యంగా ఉపసర్పంచ్ ఎన్నిక చేశారని మండలంలోని బొందుగుల వార్డ్ మెంబర్లు ఆరోపించారు. ఈ మేరకు వారు సమావేశం ఏర్పాటు చేసుకొని పత్రిక ప్రకటన ఇచ్చారు. బిజెపి నుంచి నలుగురు వార్డు మెంబర్లమైన ఒకటి,మూడు, ఐదు, ఏడవ వార్డు,ఇండిపెండెంట్ మెంబర్లైన ఎనిమిది, 12వ వార్డు మెంబర్లను మాకు తెలియకుండానే ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించారని అన్నారు. వెంటనే విచారణ చేయాలని వార్డ్ మెంబర్లు మర్ల శ్రీను, గొల్లూర్ పుష్ప, ముక్క శ్రీధర్, పుట్ట చంద్రశేఖర్, గోపగాని వెంకటేశం,శీలం గాళ్ళమ్మలు కోరారు. విచారణ చేసి న్యాయం చేయాలని వారు కోరారు.

పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి

కోరుట్ల, ప్రభాతవార్త :

పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ అన్నారు. పెన్షనర్స్ డే సందర్భంగా కోరుట్లలో నిర్వహించిన పెన్షనర్స్ డే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూమీ అందరికీ నేను కొడుకులాంటి వాడినని మీ సమస్యలు, మీ అవసరాలు నాకు వ్యక్తిగత బాధ్యత అని మీరు ఎప్పుడైనా నన్ను ఆశ్రయించవచ్చని, మీకు అండగా నిలబడటం నా కర్తవ్యమే" అని అన్నారు.. పెన్షనర్లు సమాజానికి చేసిన సేవలను కొనియాడుతూ, వారి కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పెన్షనర్లకు గౌరవం, భద్రత కల్పించడమే లక్ష్యమని, వారి సంక్షేమం కోసం ఎప్పుడూ ముందుంటానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి ఓ. లావణ్య, పెన్షనర్లు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

చింతపల్లి మండలంలో కాంగ్రెస్ హవా

ప్రశాంతగా జరిగిన ఎన్నికలు ...

నాలుగు గ్రామపంచాయతీలు ఏకగ్రీవం

చింతపల్లి డిసెంబర్ 17 ప్రభాతవార్త: మూడవ విడత ఎన్నికల్లో భాగంగా చింతపల్లి మండలంలో 36 గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ పార్టీకి చెందిన నాలుగు పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. మిగతా33 గ్రామాలలో పోలింగ్ బుధవారం ప్రశాంతంగా నిర్వహించారు.సర్పంచ్ అభ్యర్థులు గా 88 మంది పోటీచేయగా 268 పోలింగ్ బూతులు, 294 మంది ప్రిసైడింగ్ అధికారులు, 354 మంది ఓపిఓ లు, 33 మంది స్టేజ్ అధికారులతో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించారు.. పోలింగ్ బూతుల వద్ద 144 సెక్షన్ నిర్వహించారు.సర్పంచ్ అభ్యర్థులు గ్రామాల వారీగా గెలుపొందినవారు.. చింతపల్లి కాసారాపు శ్వేతా కాంగ్రెస్ వింజమూరు యాది గౌడ్ కాంగ్రెస్ అనాజిపురం ముదిగొండ ప్రేమలత టిఆర్ఎస్ బోత్య తండా రమావత్ అలీవేలు టిఆర్ఎస్ చాకలిషేరు పల్లి మాచర్ల శ్రీశైలం టిఆర్ఎస్ దేన్య తండా రామావత్ కొండల్ టిఆర్ఎస్ ధైర్యపురి తండ రమావత్ అనిత టిఆర్ఎస్ గడియ గౌరారం ఊజ్జిని హేమలత ఇండిపెండెట్ గోడుకొండ్ల కేశగోని వెంకటయ్య ఇండి పండెంట్ గొల్లపల్లి ఆనంతుల శ్రీను కాంగ్రెస్ హరిజన పురం తంగేళ్ల రామ కృష్ణ కాంగ్రెస్ ఉమ్మంతాలపల్లి వంగాల స్రవంతి బి ఆర్ఎస్ కృష్ణరాయన పల్లి గోడ్డటి సంతోష కాంగ్రెస్ కురంపల్లి కట్ట మహేష్ ఇండిపండేట్ కురుమేడు కంబాలపల్లి చెన్నమ్మ టిఆర్ఎస్ మదనాపురం జంగిటి విజయలక్ష్మి కాంగ్రెస్ ఎం మల్లెపల్లి ముద్దం మల్లేష్ కాంగ్రెస్ నసర్లపల్లి పంబలి వెంకటయ్య కాంగ్రెస్ నెల్వలాపల్లి ఆవుల నాగేశ్వరి కాంగ్రెస్ పాలెం తండా నేనావత్ లక్ష్మీ కాంగ్రెస్ పీకమల్లేపల్లి గార్లపాటి అబ్బయ్య టిఆర్ఎస్ పోలేపల్లి రాంనగర్ దొంతగోని యాదమ్మ కాంగ్రెస్ ప్రశాంతపురి తండా కేతావత్ శ్రీను కాంగ్రెస్ రాయినిగూడెం కురుమేటి హరికృష్ణ టిఆర్ఎస్ రోటి గడ్డ తండా నేనావత్ రాజు కాంగ్రెస్ సాయి రెడ్డిగూడెం గండేంటి వెంకటయ్యటిఆర్ఎస్ తీదేడు ఉల్పాల స్వప్న టిఆర్ఎస్ తిరుమలాపురం కిషన్ రావు ఉజ్జిని టిఆర్ఎస్ ఉమ్మాపురం కేశగోని యాదమ్మ కాంగ్రెస్ ఉప్పరపల్లి మెండే వెంకటయ్య కాంగ్రెస్ వర్కాల కురుమేటి పుష్పలత కాంగ్రెస్ ఏకగ్రీవమైన గ్రామ పంచాయతీలు... మల్లారెడ్డిపల్లి నల్ల సుమి త బాలాజీ తండా రమావత్ సరిత కాంగ్రెస్ జరుకుల తండా జరుపుల రాంలాల్ కాంగ్రెస్ తక్కలపల్లి మెండేపు అంజయ్య కాంగ్రెస్ గెలుపొందిన వారికి గ్రామాలలో భ్రమ్మరదం పడుతూ శుభాకాంక్షలు తెలియచేసారు...

కోరుట్ల వార్త

శివాలయానికి రూ. రూ. 21వేల 116 విరాళం

కోరుట్ల, ప్రభాతవార్త :

రూ.3 కోట్ల వ్యయంతో అయ్యప్ప ఆలయ ఆవరణలో నిర్మించనున్న ద్వాదశ జ్యోతిర్లింగ సహిత శ్రీ శివాలయానికి కోరుట్ల వాస్తవ్యులు, అయ్యప్ప దీక్షాపరులు శ్రీ రాథోడ్ సంతోష్‌భారతి దంపతులు రూ. 21వేల 116/ విరాళం సమర్పించారు. శివాలయ నిర్మాణంలో మీరు తమవంతు సహకారం అందించి పరమేశ్వరుని కృపకు పాత్రులు కాగలరని మిమ్మల్ని ప్రత్యేకంగా కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో అంబటి శ్రీనివాస్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న పేద కుటుంబానికి మిత్ర సోసైటీ అండ

భీమారం, ప్రభాతవార్త :

కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడంలో తాము ఎప్పుడూ ముందుంటా మని మన్నెగూడెం గ్రామానికి చెందిన మిత్ర సోసైటీ మరోసారి నిరూపించుకుంది. అనారోగ్యంతో బాధపడుతున్న ఒక పేద కుటుంబానికి ఆర్థిక చేయూతనిచ్చి మానవత్వాన్ని చాటుకున్నారు. భీమారం మండలం మన్నెగూడెం గ్రామానికి చెందిన పిస్క లక్ష్మి, ఆమె భర్త ప్రసాద్ ది అత్యంత పేద కుటుంబం. రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్న ఈ కుటుంబంలో, గత కొన్ని నెలల క్రితం లక్ష్మి తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. చికిత్స కోసం భారీగా ఖర్చు అవు తుండటంతో ఆ కుటుంబం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందుల్లో కూరుకు పోయింది. ఈ విషయం తెలుసుకున్న మిత్ర సోసైటీ సభ్యులు తక్షణమే స్పందించారు. మంగళవారం బాధితురాలి నివాసానికి వెళ్లి, ఆమె వైద్య ఖర్చుల నిమిత్తం రూ. పది వేల నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సోసైటీ సభ్యులు మాట్లాడుతూ.. పేదరికం వల్ల ఏ ఒక్కరూ వైద్యానికి దూరం కాకూడదనే ఉద్దేశంతో తమ వంతుగా ఈ చిన్న సాయం చేశామని తెలిపారు. బాధితురాలు త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సోసైటీ సభ్యులు హన్మాండ్ల నారాయణ, కటకం శ్రీనివాస్, దాసరి పరంధామ్, గౌరీ భూమయ్య, ఆడెపు రాము, కటకం భూమయ్య, గోనె మురళీధర్, కైరంకొండ రాజగంగాధర్, కైరంకొండ మధు, వడ్లకొండ గంగాధర్, కటకం రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

జీరో బడ్జెట్ పోలిటిక్స్...!

తుంగూరు గ్రామంలోసాధ్యమని నిరూపించిన బీర్పూర్ మండల యువరైతు

తుంగూరు గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి

మద్యం డబ్బు పంపిణీకి దూరంగా ప్రచారం 518ఓట్లు.

జీరో బడ్జెట్ పోలిటిక్స్ సాధ్యం కాదు అన్నవారికి సమాధానం ఇచ్చిన తుంగూరు యువకులు..

ఓటమి చెందిన ప్రజల మన్ననలు పొందుతున్న జీరో బడ్జెట్ పాలిటిక్స్ యువకులు

బీర్ పూర్ ప్రభాత వార్త.

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని తుంగూరు గ్రామంలో పంచాయతీ ఎన్నికల పోరు పోరా హోరిగా సాగింది. సర్పంచ్ బరిలో ఉన్న నలుగురు అభ్యర్థులు ఎవరికి వారు పోటాపోటీగా ప్రచారం నిర్వహించారు. కానీ ఈ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థికి పోటీగా యువరైతు నామినేషన్ వేసి జిల్లాలో సంచలన రాజకీయాలు నాంది పలికారు. ప్రజలను ఎటువంటి ప్రలోభాలకు గురి చేయకుండా మంచి చేస్తామని వాళ్లకు వివరించి గ్రామ అభివృద్ధి చేయాలని ధ్యేయంగా సర్పంచ్ పోటీలో నిలిచారు.

జీరో బడ్జెట్ పోలిటిక్స్ తుంగూరు గ్రామంలో..

సర్పంచ్ పదవికి పోటీలో నిలిచిన యువరైతు తిరుపతి అతని తోడుగా ఉన్న స్నేహితుల సహాయంతో గ్రామంలో జీరో బడ్జెట్ పాలిటిక్స్ ను అమలు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిగా జీరో బడ్జెట్ పాలిటిక్స్ పాటించి పోటీ చేసిన యువకుడిగా తిరుపతి గుర్తింపు పొందారు. సర్పంచ్ అభ్యర్థిగా మొదటి నుండి పోటీలో ఉన్న తిరుపతిని కొందరు మోసం చేసినప్పటికీ అతనికి అండగా నిలబడడానికి తోడైన అతని స్నేహితుల సహాయంతో గ్రామంలో జీరో బడ్జెట్ పాలిటిక్స్ అమలుచేసి అద్భుతమైన ఫలితాలను పొందారని ప్రజలు చర్చించుకుంటున్నారు. జీరో బడ్జెట్ పాలిటిక్స్ సాధ్యం కాదు అన్నవారికి సమాధానం గా నిలిచిన తుంగూరు యువకులు అని జిల్లాలో తీవ్ర చర్చ జరుగుతుంది. పోటీగా నిలబడిన అభ్యర్థులు విచ్చలవిడిగా ప్రలోభాలకు గురిచేస్తూ మద్యం డబ్బు పంపిణీ చేసినప్పటికీ తను తన స్నేహితులు నమ్ముకున్న సిద్ధాంతాలతో యువకులు అంతా ఏకమై ఎవరిని ఎటువంటి ప్రలోభాలకు గురి చేయకుండా గ్రామానికి మంచి చేస్తామని గెలిచిన తర్వాత అభివృద్ధి చేసి చూపిస్తామని ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించి తెలిపారు. చదువుకున్న విద్యావంతులు యువకులు తిరుపతికి అండగా నిలబడ్డారు. ఎటువంటి మద్యం డబ్బుని పంపిణీ చేయకుండా గ్రామంలో 516 ఓట్లను నిజాయితీతో పొందారు. ఈ ఓట్లతో ఓటమి చెందినప్పటికీ ఇంతమంది నిజాయితీకి జీరో బడ్జెట్ పాలిటిక్స్ కి మద్దతుగా నిలబడ్డారని ప్రజలు తెలుపుతున్నారు.ఈ గ్రామంలో మెజార్టీతో గెలుపొందిన నాయకుల కంటే ఓటమి చెందిన యువరైతు గురించే మండలంలో గ్రామంలో గ్రామ ప్రజల మధ్యన చర్చ నడుస్తుంది. ఎటువంటి ప్రలోభాలకు గురి చేయకుండా జీరో బడ్జెట్ సాధ్యం కాదేమో అన్నవారికి సాధ్యం చెసి చూపించారు తుంగూరు యువకులు.ఓటమి చెందిన ఒకటే చర్చ యువకుల బలం ఏమిటి జీరో బడ్జెట్ పాలిటిక్స్ ఎలా అమలు చేశారు జీరో బడ్జెట్ పోలిటిక్స్ వెనుక ఉన్న యువత ఎవరు ఇన్ని రోజులు ఇలాంటి ఆలోచన ఎవరు చేయలేదు ఇలాంటి యువకులను రాజకీయ నాయకులు ఎందుకు గుర్తించలేకపోయారని ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రతి ఒక్క యువకుడికి వారి వారి స్థాయికి తగ్గ తెలివితేటలు ఉంటాయని రాజకీయాలు చేయాలంటే చదువుకున్న యువత ముందుకు వస్తే ఎంత పెద్ద రాజకీయమైనా ఎంత పెద్ద రాజకీయ నాయకులైన వారి ముందు తలవంచాల్సిందేనని యువత తెలుపుతున్నారు. చదువుకున్న యువకులు వారికి ఉన్న తెలివితేటలు జ్ఞానాన్ని రాజకీయాలలో ఉపయోగించారంటే వారిని మించిన చాణక్యులు ఇంకెవరు ఉండారని జీరో బడ్జెట్ పాలిటిక్స్ ద్వారా నిరూపితమైంది

గ్రామాల విజేతలు వీరే

పెగడపల్లి, ప్రభాతవార్త:

మండలంలో బుధవారం జరిగిన మూడో విడత పంచాయతీ ఎన్నికల్లో గ్రామాల్లోని ఓటర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు.గ్రామాల సర్పంచిగా ఎన్నికైన వారు వీరే.

ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచులు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

ఇల్లంతకుంట మండలంలోని అనంతారం సర్పంచ్‌గా ఎన్నికైన వొల్లాల రజితవెంకటేశం, రామోజీపేట సర్పంచ్ చొప్పరి భూమయ్యలు బుధవారం స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను మర్యాద పూర్వకంగా కలి శారు.క్యాంపు కార్యాలయంలోఎమ్మెల్యే నూతన పాలక వర్గాన్ని సత్కరిం చారు.ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ చల్ల నారాయణ, మాజీ ఎంపీపీ ఉట్కూరి వెంకటరమణారెడ్డి,ఐరెడ్డి మహేం ద్రర్ రెడ్డి,భాస్కర్ రెడ్డి.కదం జయంత్, ఉపేందర్, గోనపల్లి లావణ్యవెంకటేశం,చొప్పరి సాయిలు,సిరిపురం రమేష్, వొల్లాల లత

కిష్టయ్య,లక్ష్మీ నారాయణ,వొల్లాల నరసయ్య, రాములు, మధు,మచ్చ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల గడ్డ.. గులాబీ అడ్డా అని మరోసారి రుజువెంది

117 పంచాయతీల్లో 80 స్థానాలు కైవసం చేసుకున్న బీఆర్ఎస్

అధికారంలో ఉండి చతికిలపడ్డ కాంగ్రెస్..

ప్రగల్భాలకే పరిమితమైన బీజేపీ

రెండు దశాబ్దాలుగా మా పార్టీతో

సిరిసిల్ల బంధం చెక్కుచెదరలేదు కేటీఆర్

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:

సిరిసిల్ల నియోజకవర్గంలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అద్భుత విజయం సాధించిందని, సిరిసిల్ల గడ్డ మరోసారి గులాబీ అడ్డా అని రుజువైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే శ్రీ కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో మొత్తం 117 గ్రామ పంచాయతీలకు గాను, బీఆర్ఎస్ మద్దతుదారులు ఏకంగా 80 స్థానాల్లో ఘనవిజయం సాధించి తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శించారని తెలిపారు.సిరిసిల్ల నియోజకవర్గంలో మొత్తం ఐదు మండలాలలోని 117 గ్రామపంచాయతీలో ఎన్నికలు జరగగా 80 స్థానాలలో బిఆర్ఎస్ పార్టీ మద్దతు తెలిపిన పార్టీ నాయకులు విజయం సాధించారు. అధికార దుర్వినియోగము, బల ప్రయోగము వంటి పద్ధతుల్లో ప్రయత్నం చేసిన అధికార పార్టీ కాంగ్రెస్ కేవలం 24 స్థానాల్లో చాలా కష్టం మీద గెలిచిందని బిజెపి మాత్రం కేవలం 13 గ్రామ పంచాయతీల్లో తమ పార్టీ మద్దతు దారులను గెలిపించుకోగలిగిందన్నారు.“గత రెండు దశాబ్దాలుగా సిరిసిల్ల ప్రజలకు బీఆర్ఎస్ పార్టీతో ఉన్న అనుబంధం ఎంత బలమైనదో ఈ ఫలితాలు మరోసారి తేల్చిచెప్పాయని. ఉద్యమ పార్టీగా ఉన్నా, అధికార పార్టీగా ఉన్నా, ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నా సిరిసిల్ల ప్రజలు గులాబీ జెండానే గుండెల్లో పెట్టుకున్నారు“ అని అన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు కేటీఆర్ తెలియజేశారు. ఎన్నికల కోసం కష్టపడిన ప్రతి ఒక్క కార్యకర్తకి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపిన కేటీఆర్ ఎన్నికల్లో విజయం సాధించిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. ఈ విజయం సిరిసిల్ల ప్రజలు అధికార పార్టీ ప్రలోభాలకు లొంగకుండా, బీజేపీ అసత్య ప్రచారాలను తిప్పికొట్టి, కష్టకాలంలో పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు, నాయకుడికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. బీఆర్ఎస్ పార్టీపై నమ్మకం ఉంచి 80 స్థానాల్లో గెలిపించిన సిరిసిల్ల నియోజకవర్గ ప్రజలకు వందనం చేస్తున్నాను“ అని కేటీఆర్ తెలిపారు. ఇదే స్ఫూర్తితో రానున్న ఎంపిటిసి జడ్పిటి సి ఎన్నికలకు సంసిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు

మూడవ విడత ఎన్నికల్లో కాంగ్రెస్ హవా

కాంగ్రెస్ సర్పంచులు 70మంది బి ఆర్ ఎస్ సర్పంచులు 34 మంది

బి జె పి సర్పంచులు 3 మంది ఇతరులు 12 మంది

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలో గ్రామపంచాయతీ మూడవ దప జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ సర్పంచులు అధిక సంఖ్యలో గెలుపొందారు. జగిత్యాల జిల్లాలో 20 మండలాలు గాను మూడవ దపా 6 మండలాలలోని 119 గ్రామాలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా అందులో 6గ్రామాలు ఏకగ్రీవం కాగా 113 గ్రామాలకు ఎన్నికలు నిర్వహించారు. అందులో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన సర్పంచులు 70 మంది కాగా టిఆర్ఎస్ పార్టీ చెందిన సర్పంచులు 34 మంది బిజెపి పార్టీకి సంబంధించిన సర్పంచులు3 మంది స్వతంత్రులు 12 మంది గెలుపొందినారు. కాగా 119 గ్రామపంచాయతీలలో 70 సర్పంచులు గెలవడంతో కాంగ్రెస్ పార్టీలో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

విశ్రాంత ఉద్యోగుల సేవలు మరువలేనివి

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 17 ప్రభాతవార్త :

విశ్వవిద్యాలయ అభివృద్ధిలో విశ్రాంత ఉద్యోగుల సేవలు మరువలేనివి” అని కాకతీయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి అన్నారు. పెన్షనర్స్ డే” సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణంలోని సెనెట్ హాల్, కామర్స్ కళాశాలలో నిర్వహించిన విశ్వవిద్యాలయ విశ్రాంత బోధనా, బోధనేతర ఉద్యోగుల పెన్షనర్స్ డే కార్యక్రమాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.

పెండింగ్ లో ఉన్న టెండర్ పనులను తిరిగి కొనసాగించాలి

నర్సంపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త

పెండింగ్ లో ఉన్న టెండర్ పనులను తిరిగి కొనసాగించాలని నర్సంపేట పట్టణ అధ్యక్షులు నాగిల్ల వెంకటనారాయణ గౌడ్ డిమాండ్ చేశారు. బుదవారం వారు మున్సిపల్ కమిషనర్‌కి బిఆర్ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. నర్సంపేట నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగా మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి నర్సంపేట పట్టణ అభివృద్ధికై టియుఎఫ్ఐఐసిఓ నుండి 42 కోట్ల నిధులు తీసుకురావడం జరిగిందని అట్టి నిధులతో కు కొనసాగుతున్న పనులు గత రెండు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నాయని ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ లో ఉన్న టెండర్ పనులను తిరిగి కొనసాగించాలన్నారు. విభాగం అధ్యక్షులు దేవోజు హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

నార్కట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 17

అక్కెనపల్లి గ్రామానికి చెందిన అక్కేనపల్లి వినోద మృతి కి చింతిస్తూ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో 50000 ఆర్థిక సహాయం అంద చేయడం జరిగింది ఆర్థిక సహాయం అంధిచిన వారిలో కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు గాయం శ్యామ్ సుందర్ రెడ్డి. మాజీ సర్పంచ్ చంద్రశేఖర్. మాజీ ఎంపీటీసీ కుమారస్వామి.బీ ర్ స్ సినియర్ నాయకులు గాయం శ్రీధర్ రెడ్డి. తండ్రి నారాయణరెడ్డి. గాయం శ్రీధర్ రెడ్డి. తండ్రి బిక్షం రెడ్డి. ఉపసర్పంచ్ మిడిదొడ్డి లక్ష్మమ్మమ గుడిసె ఇమయ్య ముద్దం నవీన్ పడమటింటి సత్యనారాయణ కొమ్ము అనిల్ మచ్చ సురేష్ బాకి మధు చల్ల సత్యనారాయణ మంద గిరి షేక్ షరీఫ్ మర్రి శ్రీనివాస్ యాదవ్ అక్కెనపల్లి శ్రవణ్ కి ఆర్థిక సహాయం అందచేసి తమ్మ ప్రగాఢ సానుభూతి నీ తెల్పడం జరిగింది.

విశ్రాంత సమయంలో సమాజసేవలో పాల్గొనండి

బోళ్ల వెంకటరెడ్డి,

నార్కట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 17 అఖిల భారత పెన్షనర్స్ డే సంద ర్భంగా గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ,గాంధీ జ్ఞాన్ ప్రతిష్టన్ ఆధ్వర్యంలో స్థానిక నకిరికల్ పెన్షనర్స్ కార్యాలయంలో కార్యవర్గ సభ్యులతోపాటు ప్రతి సభ్యునికి చేనేత టవల్ తో సత్కరించి గౌరవించారు. ఈ కార్యక్రమానికి డిసిఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రతి ఒక్కరికి చేనేత శాలువాతో సత్కరించి, విశ్రాంత సమయంలో సమాజ సేవలో పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఈ మండల కేంద్రంలో పెన్షనర్స్ సంగం విశిష్టమైనటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రతి ఒక్కరికి సంఘం ఉందని భరోసాను కల్పిస్తుందని తమ అభిప్రాయాన్ని తెలియజేస్తూ వారు నిండు నూరేళ్లు ,సుఖ సంతోషాలతో, ముని మనవళ్లతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ అధ్యక్షులు పాపిరెడ్డి కందాల పాపిరెడ్డి ,ప్రధాన కార్యదర్శి వీరమల్ల రవీందర్ ,కార్యవర్గ సభ్యులతో పాటు గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి 23న జరిగే కార్యక్రమం కన్వీనర్ డాక్టర్ పుచ్చకాయల వెంకటరెడ్డి రాష్ట్ర నాయకులు మారపాక నరసయ్య, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, సమన్వయకర్త జటావత్ జవహర్లాల్ నాయక్ ,సమన్వయ కర్త పల్లె శ్రీనివాస్ గౌడ్ కన్న్వా బిక్షం రెడ్డి తదితరులు పాల్గొన్నారూ.

సోమల గడ్డ సర్పంచ్ నాగమణి సన్మానించిన సీతక్క

గోవిందరావుపేట ప్రభాతవార్త.

మండలంలోని సోమలగడ్డ గ్రామ నూతన సర్పంచిగా ఎన్నికైన తట్ర నాగమణి భీమయ్య లను మంత్రి సీతక్క బుధ వారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రజలకు ఆమోదయోగ్యమైన అభివృద్ధితో కూడిన పరిపాలనను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కణతల నాగేందర్ రావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మద్దాల నాగమణి,కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొన్నం సాయి తేజ మరియు సోమలగడ్డ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు

పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి

కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.

మెట్ పల్లి,ప్రభాతవార్త: పెన్షనర్ ల సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అన్నారు.పెన్షనర్స్ డే సందర్భంగా మెట్ పల్లి పట్టణంలో బుధవారం నిర్వహించిన పెన్షనర్స్ డే కార్యక్రమంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ.. మీ అందరికీ నేను కొడుకులాంటి వాడినని మీ సమస్యలు,మీ అవసరాలు నాకు వ్యక్తిగత బాధ్యత అని, మీరు ఎప్పుడైనా నన్ను ఆశ్రయించవచ్చని మీకు అండగా నిలబడటం నా కర్తవ్యమే అని అన్నారు.పెన్షనర్లు సమాజానికి చేసిన సేవలను కొనియాడుతూ, వారి కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అలాగే పెన్షనర్లకు గౌరవం, భద్రత కల్పించడమే లక్ష్యమని,వారి సంక్షేమం కోసం ఎప్పుడూ ముందుంటానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రాజేశ్వర్ రావు,నాయకులు ఖేస్లీ భాయి,నందగోపాల్,నర్సయ్య, పెన్షనర్లు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

లోక్ అదాలత్ కార్యక్రమానికి న్యాయవాదులు సహకరించాలి

సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర రావు

మెట్‌పల్లి కల్చరల్, ప్రభాతవార్త: లోక్ అదాలత్ కార్యక్రమాన్ని న్యాయ వాదులు విజయవంతం చేయాలని సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వరరావు అన్నారు.మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో నిర్వహించిన లోక్ అదాలత్ సన్నాహక సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జ్ నాగేశ్వర్ రావ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిసెంబర్ 21 రోజున నిర్వహిస్తున్న లోక్ అదాలత్ లో అత్యధిక కేసులు రాజీ అయ్యేలా ప్రతి న్యాయవాది సహకారం అందించాలని కోరారు. కక్షిదారులు పరస్పరం రాజీ పడటం ద్వారా ఇరువర్గాలకు సత్వర న్యాయం జరుగుతుందన్నారు. క్రిమినల్ కేసుల్లో అప్పీల్ ఉండకపోవడంతో పాటు, సివిల్ కేసుల్లో వాదులు చెల్లించిన కోర్టు ఫీజు సైతం వాపస్ తీసుకోవచన్నారు. ఈ కార్యక్రమం లో జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి. ప్రణయ్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ అబ్దుల్ హఫీజ్, లోక్ అదాలత్ మెంబెర్ జేడి సుధాకర్, మీడియాషన్ సెంటర్ కౌన్సిల్ బక్కూరి రమేష్, బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

కోరుట్ల నియోజకవర్గంలో బిజెపి సత్తా చాటుతాం

బిజెపి రాష్ట్ర నాయకులు డా.రఘు చిట్నేని

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త: కోరుట్ల నియోజకవర్గంలో రాబోవు ఎన్నికల్లో బిజెపి సత్తా చాటుతామని బిజెపి రాష్ట్ర నాయకులు డా.రఘు చిట్నేని పేర్కొన్నారు. పట్టణంలోని బిజెపి కార్యాలయంలో మల్లాపూర్, ఇబ్రహీం పట్నం మండలాలోని గ్రామాలలో నూతనంగా గెలుపొందిన సర్పంచులు, ఉప సర్పంచ్లు, వార్డ్ మెంబర్లకు బుధవారం శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం అందరం కలిసికట్టుగా కృషిచేసి బిజెపి సత్తా చాటుతామని తెలిపారు. అనంతరం గెలుపొందిన అభ్యర్థులకు డాక్టర్ రఘు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాసన్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఏలేటి నరేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు ఎర్ర లక్ష్మి, ఓబిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు లింగారెడ్డి, మల్లాపూర్ మండల అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి, మెట్పల్లి పట్టణ ఉపాధ్యక్షులు తోగిటి రమేష్,ఇబ్రహీంపట్నం మండల ప్రధాన కార్యదర్శి సుంచు రణధీర్, పట్టణ కార్యదర్శి హనుమాన్లు, పట్టణ కార్యవర్గ సభ్యులు భోగ దత్తు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి బహుమతులు సాధించిన విద్యార్థులకు ఎమ్మెల్యే అభినందన

మల్లాపూర్, ప్రభాతవార్త:

మండలంలోని కొత్త దాంరాజపల్లి కేరళ హైస్కూల్ విద్యార్థులు తెలంగాణ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి చేతివ్రాత, డ్రాయింగ్ పోటీల్లో ఇటీవల విజయం సాధించగా.. వారిని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ బుధవారం అభినందించారు. సీనియర్ విభాగంలో డ్రాయింగ్లో శ్రీనిత్, జూనియర్ విభాగంలో ఇమ్రాన్, సబ్జూనియర్ విభాగంలో జాహ్నవి బహుమతులు సాధించగా.. చేతివ్రాతలో సీనియర్ విభాగంలో దేవప్రియ, జూనియర్ విభాగంలో ధీక్షిత, సబ్జూనియర్ విభాగంలో ప్రవర రెడ్డి బహుమతులు పొందారని పాఠశాల యాజమాన్యం తెలిపారు.ఈ సందర్భంగా కోరుట్ల శాసనసభ్యులు కల్వకుంట్ల సంజయ్ కుమార్ విద్యార్థులను అభినందించి, బహుమతులు, స్మారక చిహ్నాలు పంపిణీ చేశారు.

ప్రశాంతంగా ముగిసిన మూడో విడత పోలింగ్

-జిల్లాలో పోలింగ్ 79.14 శాతం

-మొత్తం 1,25,324 ఓట్లలో పోలైన ఓట్లు 99,183

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త :

రాజన్న సిరిసిల్ల జిల్లాలో మూడో విడత పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. సర్పంచ్ ఎన్నికలను జిల్లాలో మూడు విడతలుగా నిర్వహించగా బుధవారం చివరి దశ మూడో విడత ఎన్నికలు జరగడంతో ఎన్నికల ప్రక్రియ ముగిసింది. ఇప్పటికే జిల్లాలో మొదటి విడత ఈనెల 11న, రెండో విడత ఈనెల 14న నిర్వహించారు. జిల్లాలో జరిగిన పంచాయతీ ఎన్నికలకు పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించి ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకున్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల మూడో విడత ఎన్నికల పోలింగ్ 79.14 శాతం నమోదు అయింది. ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, ముస్తాబాద్, గంభీరావుపేట మండలాల్లో బుధవారం పోలింగ్ నిర్వహించారు. నాలుగు మండలాల్లో కలిపి మొత్తం 1,25,324ఓట్లు ఉండగా, 99,183పోల్ అయ్యాయి. మధ్యాహ్నం ఒంటి గంట వరకు 79.14 శాతం పోలింగ్ నమోదు అయింది. సర్పంచ్ ఓట్ల లెక్కింపు తర్వాత ఉపసర్పంచ్ లను ఎన్నుకున్నారు.మండలాల వారిగా ఓటర్లు.. నమోదు అయిన పోలింగ్ శాతం..వీర్నపల్లి మండలంలో మొత్తం ఓటర్లు 11,066 మంది ఉండగా, 9,065మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 81.92 శాతం నమోదు అయింది.ముస్తాబాద్ మండలంలో మొత్తం ఓటర్లు 37,711 మంది ఉండగా, 30,434 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 80.70 శాతం నమోదు

అయింది.గంభీరావుపేట మండలంలో మొత్తం ఓటర్లు 36,135 మంది ఉండగా, 28,816మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 79.75 శాతం నమోదు అయింది.ఎల్లారెడ్డిపేట మండలంలో మొత్తం ఓటర్లు 40,412 మంది ఉండగా, 30,868 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 76.38 శాతం నమోదు అయింది.

బాధిత కుటుంబానికి మాజీ జడ్పీటీసీ పరామర్శ

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త

తంగళ్ళపల్లి మండల కేంద్రానికి చెందిన మిడిదొడ్డి అంజవ్వ గత ఐదు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య పరామర్శించి మనో ధైర్యం కల్పించారు. మాజీ జెడ్పి టిసి అంతయ్య వెంట ఉప సర్పంచ్ ఆసాని శ్రీకాంత్ రెడ్డి,అనిల్, అరవింద్ తదితరులున్నారు.

జిల్లెల్ల సర్పంచ్ దుబ్బాక రజిత రమేష్ ఔదార్యం

దహన సంస్కారాలకు పదివేల రూపాయలు సాయం

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:

తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన బొలగం గణేష్ గౌడ్ అనే వ్యక్తి బుధవారం అనారోగ్యంతో మృతిచెందగా గ్రామ సర్పంచ్ దుబ్బాక రజిత రమేష్ దహన సంస్కారాలకు పదివేల రూపాయలు అందజేసి ఔదార్యాన్ని చాటుకున్నారు.నిరుపేద కుటుంబానికి చెందిన గణేష్ మరణించగా సాయం అందించి కుటుంబానికి చేయూతనందించిన సర్పంచ్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

నూతన సర్పంచును సన్మానించిన బిజెపి నాయకులు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:

మండలంలోని గూడెపుపల్లి గ్రామ నూతన సర్పంచ్ గా ఎన్నికైన గూడెల్లి స్వప్న భాస్కర్ ను బీజేపీ నాయకులు బుధవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలోఓబులాపూర్ శక్తి కేంద్ర ఇన్చార్జ్ దేశెట్టి శ్రీనివాస్,బిజెపి మండల నాయకులు పెంటల వేణు,బూత్ అధ్యక్షులు ఎరుకల రాకేష్,మెడకొక్కుల వెంకటేష్,బుట్టి మోహన్,రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన 50 మంది యువకులు

-కండువా కప్పి ఆహ్వానించిన జిల్లా అధ్యక్షుడు

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :

కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, ప్రజాపాలనకు ఆకర్షితులై యువత స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ అన్నారు . బుధవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో పట్టణంలోని వివిధ వార్డులకు చెందిన సుమారు 50 మంది యువకులను జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రజాపాలనకు ఆకర్షితులై యువత కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించిందని, అదే ఉత్సాహంతో రానున్న ఎన్నికల్లో భారీగా ప్రజాప్రతినిధులను గెలిపించుకునేలా పార్టీ కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు పెద్దపీట వేస్తున్న తరుణంలో అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తు ముందుకెళుతున్నామని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాల చైర్మన్ నాగుల సత్యనారాయణ, టౌన్ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, బ్లాక్ అధ్యక్షుడు సూర దేవరాజు , రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ జిల్లా సభ్యులు సంగీతం శ్రీనాథ్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డిమల్ల భాను, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు చుక్క రాజశేఖర్, యూత్ కాంగ్రెస్ సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు పోగుల దేవరాజు, పట్టణ యూత్ మాజీ అధ్యక్షుడు చిందం శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ సెక్రటరీ ఆకేని సతీష్, నాయకులు కలిం, ఆడెపు ప్రసాద్, రాపల్లి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు

అమీనాబాద్‌లో ఓటు వేసిన ఎమ్మెల్యే దొంతి

చెన్నారావుపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త

మండలంలోని అమీనాబాద్ గ్రామంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఓటు హక్కు వినియోగించుకున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా చివరి విడత మండలంలో జరుగుతుండగా ఎమ్మెల్యే దొంతి తన భార్య శాలిని రెడ్డి, కుమారుడు అవియుక్త రెడ్డి తో పాటు ఇతర కుటుంబ సభ్యులతో కలిసి స్వగ్రామం అమీనాబాద్ కు చేరుకున్నారు. పోలింగ్ కేంద్రంలోని ఏడవ వార్డులో ఎమ్మెల్యే తో పాటు కుటుంబ సభ్యులంతా ఓటు హక్కు వినియోగించుకున్నారు.

సిరిసిల్ల వార్త

పోలింగ్ కేంద్రాల్లో పరిశీలించిన అదనపు కలెక్టర్

ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి మండలాల్లో సందర్శన

వీర్నపల్లి (ఎల్లారెడ్డిపేట) డిసెంబర్ 17, ప్రభాతవార్త:

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మూడో ఫేజ్ ఎన్నికలలో భాగంగా ఏర్పాటు చేసిన పలు పోలింగ్ కేంద్రాల్లో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ బుధవారం పరిశీలించారు. ఎల్లారెడ్డిపేట, బొప్పాపూర్, అల్మాస్ పూర్, గొల్లపల్లి, వీర్నపల్లి మండలంలోని కంచర్ల, వీర్నపల్లిలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ సరళిని పరిశీలించి, అధికారులతో మాట్లాడారు. పోలింగ్ కేంద్రంలో ఆవరణ, కౌంటింగ్ కోసం చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. పరిశీలనలో తహసీల్దార్లు సుజాత, ముక్తార్ పాషా, ఎంపీడీఓలు శ్రీ లేఖ, నటరాజ్, ఎంపీఓలు తదితరులు ఉన్నారు.

ఇల్లంతకుంటలో పెన్షనర్స్ డే

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:

పెన్షనర్స్ డే సందర్భంగా సీనియర్ పెన్షనర్ కాటిపల్లి దామోదర్ రెడ్డి ని బుధవారం మండల పెన్షనర్స్ సంఘం సభ్యులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తూంకుంట మోహన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి కె రాజయ్య,కోశాధికారి ఎస్ మల్లేశం,జిల్లా కౌన్సిల్ సభ్యులు బాలనాగచారి, మోహన్ రెడ్డి,రాములు, వెంకన్న,సిహెచ్ బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి బియ్యం వితరణ

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త

తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీ గ్రామానికి చెందిన మహాదేవ్ గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి గడ్డం మధుకర్ (చోటు) పరామర్శించి 50 కేజీల బియ్యాన్ని అందజేశారు.ఈ సందర్భంగా బియ్యం వితరణ చేసిన కాంగ్రెస్ నేతకు మహాదేవ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంపెల్లి శ్యామ్,భోగ రంగయ్య,యేనగందుల ప్రశాంత్, దేవులపల్లి సుమన్, పూర్ణ, ఎలిగేటి మహేందర్, అడిగోప్పుల గంగయ్య తో పాటు మహిళలు తదితరులు పాల్గొన్నారు..

ఎలక్షన్ సరళి, పోలీసు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలన

◆ జిల్లాలో ప్రశాంతంగా కొనసాగుతున్న
మూడవ విడత సర్పంచ్ ఎన్నికలు

◆జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలో మూడవ విడత సర్పంచ్ ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నట్లుగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు.ఎన్నికలు జరుగుతున్న ఇబ్రహీం నగర్, గొల్లపల్లి, బత్కపల్లి, నంచర్ల, గ్రామాల్లో గల పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. జిల్లాలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పెట్రోలింగ్ వాహనాలు మరియు ప్రత్యేక పోలీసు బృందాలు

నిరంతరం పర్యటిస్తూ శాంతిభద్రతలను పర్యవేక్షిస్తారని తెలిపారు.పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న అధికారుల కు మరియు సిబ్బందికి ఎస్పీ అశోక్ కుమార్ భద్రత పరమైన పలు సూచనలు చేశారు.

పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలో 3వ దశ పోలింగ్‌లో భాగంగా ధర్మపురి మండలంలోని జైన, రాజారాం, రాయపట్నం గ్రామాలు, ఎండపల్లి మండలంలోని రాజారాంపల్లి, గుల్లకోట గ్రామాలు, పెగడపల్లి మండలంలోని నంచర్ల, బతికేపల్లి గ్రామాలు, అలాగే వెల్గటూర్ మరియు గొల్లపల్లి మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ సెంటర్లను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు.ఈ సందర్భంగా పోలింగ్ ఏర్పాట్లు, సిబ్బంది హాజరు, మౌలిక సదుపాయాలు, భద్రతా చర్యలు తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా, ఎలాంటి అవాంతరాలు లేకుండా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే కౌంటింగ్ ప్రక్రియ సజావుగా, త్వరితగతిన పూర్తి అయ్యేలా ముందస్తు ఏర్పాట్లు చేయాలని ఆర్ ఓ అధికారులకు ఆదేశించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో కలెక్టర్ వెంట జడ్పీ సీఈవో గౌతంరెడ్డి, నోడల్ ఆఫీసర్లు రఘువరన్, నరేష్, మదన్మోహన్, రేవంత్, జగిత్యాల ఆర్డిఓ మధుసూదన్, జగిత్యాల డీఎస్పీ రఘు చందర్, సంబంధిత ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

పెన్షనర్లకు సత్వర సేవలు అందిస్తాం

జిల్లా అసిస్టెంట్ ట్రెజరీ అధికారి ఎస్.మధు కుమార్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

పెన్షనర్లకు ట్రెజరీ శాఖ తరపున సత్వర సేవలు అందిస్తామని జిల్లా ట్రెజరీ అధికారి ఎస్.మధు కుమార్ అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటీజేన్స్ కేంద్రంలో తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో జాతీయ పెన్షనర్ల దినోత్సవం వేడుకలు రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 116 మంది విశిష్ట పెన్షనర్లను డైరీ,క్యాలెండర్, మెమెంటో,పిలుపు పత్రికలు అందించి ఘనంగా జిల్లా అసిస్టెంట్ ట్రెజరీ అధికారి మధు కుమార్,రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్,రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కృష్ణా రెడ్డి చేతుల మీదుగా సన్మానిం చారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎ.టి.వో మధుకుమార్ మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో సంఘం ప్రతినిధుల ను అభినం దించారు.టి.పి.సి.ఏ.రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం రాజీ లేని పోరాటం చేస్తామన్నారు.2024 ఏప్రిల్ 1 నుంచి 2025 నవంబర్ 30 వరకు రిటైర్మెంట్ ఆయిన వారికి పెన్షన్ బకాయిలు వెంటనే చెల్లించాలని,పెండింగ్ డి.ఏలు విడుదల చేయాలని,మెరుగైన ఫీట్మెంట్ తో పీఆర్సి మంజూరు చేయాలని ప్రభుత్వంను డిమాండ్ చేశారు.ఈ కార్యక్ర మంలో రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సి.హన్మంత రెడ్డి,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథము, ఉపాధ్యక్షులు వేల్ముల ప్రకాష్ రావ్,ఎమ్.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శి బొబ్బటి కరుణ,కట్ట గంగాధర్,ఎమ్.డి.ఇక్బాల్,నయ్యద్ యానుఫ్, జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివా నందం,మల్యాల అధ్యక్షుడు వీరారెడ్డి,వివిధ మండలల కార్యవర్గాల ప్రతి నిధులు,సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎండపెల్లి మండలంలో గెలుపొందిన సర్పంచులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

మూడో విడత జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో ఎండపల్లి మండలంలో గెలుపొందిన సర్పంచులు 15 గ్రామాలలో మారేడుపల్లి బాలవేని శార కొండాపూర్ తాటిపర్తి రాజ ముంజంపల్లి సింగిరెడ్డి లింగారెడ్డి గొడిశెలపేట కందికట్ల అమ్మ ఉండెడ ఆవుల మమ. శానబండ గందం భాస్కర్. పడకల్ చెడ్డాల ప్రవీణ్. సురారం కొడిపల్లి కొమురా కొత్తపేట జెడ్డి మహేందర్ రెడ్డి పాతముటల్.. కొంగల జగదీశ్వర్‌రెడ్డి రాజారాం పల్లి సంగ రమేశ్ గుల్లకోట గొల్లపల్లి మల్లేశంచెర్లపల్లి పడిదం లావ ఎండపల్లి ముదాం సునీ అంబారిపేట దర్శనాల నరేష్ లు గెలుపొందారు

జగిత్యాల వార్త

స్వర్ణకార సంఘాల ఆధ్వర్యంలో
కండ్లపల్లి సర్పంచ్‌కు ఘన సన్మానం

స్వర్ణకారుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా : తోగిటి సురేందర్

బీర్‌పూర్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని కండ్లపల్లి గ్రామంలో సర్పంచ్ ఎన్నికల పోరు హోరాహోరిగా సాగింది. ఈ హోరాహోరీ పోరులో కండ్ల పెళ్లి సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తోగిటి సత్తవ్వ అత్యధిక మెజార్టీతో విజయం సాధించారు. ఈ సందర్భంగా మండలంలోని స్వర్ణకారులు అంతా కలిసి స్వర్ణకారుల సంఘం తరపున సర్పంచ్ గా విజయం సాధించిన కండ్లపల్లి సర్పంచ్ అభ్యర్థి తోగిటి సత్తవ్వ, ఆమె కుమారులు తోగిటి సురేందర్, బ్రహ్మం లను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి తరపున సురేందర్ మాట్లాడుతూ మండలంలో స్వర్ణకారుల అభ్యున్నతికి అభివృద్ధికి కృషి చేస్తానని, సర్పంచ్ ఎన్నికలలో విజయం సాధించడానికి అండగా నిలబడిన మండలంలోని స్వర్ణకార కులస్తులకు కండ్లపల్లి గ్రామ ప్రజలకు అందరికీ ధన్యవాదములు తెలుపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం మండల అధ్యక్షులు తోగిటి శ్రీను, ఉపాధ్యక్షులు ఏలేశ్వరం సత్తన్న, శ్రీరాముల మురళి, శ్రీరాముల లక్ష్మీనారాయణ, ఏలేశ్వరం రవి, గుగ్గిళ్ళ సత్యనారాయణ, బెజ్జారాపు గంగా చారి, ఎల్లేశ్వరం చారి, తోగిటి నాగభూషణం, వడ్లూరి రవి మరియు స్వర్ణకార సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జనావాసాల మధ్య మురికి నీరు

-పట్టించుకోని మున్సిపల్ సిబ్బంది

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణం లోని బైపాస్ రోడ్డు 1వ వార్డు సీతారాం నగర్ లో జనావాసాల మధ్య మురుగునీరు ప్రవేశిం చడంతో తీవ్ర ఇబ్బందులకు గురి అవుతూ, పిల్లలు రోగాల పాలవు తున్నారని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు.మురికి కాలువలు నిర్మిం చకపోవడంతో మురుగునీరు అంతా రోడ్లమీద పారుతూ నీరు ఎక్కువైన కొద్ది ఇళ్లలోకి కూడా వస్తుందని ఈ సందర్భంగా కాలనీవాసులు మున్సిపల్ సిబ్బందికి తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు మున్సిపల్ అధికారులను కలిసి వినతి పత్రం ఇచ్చిన పట్టించుకోవట్లేదని కాలనీవాసులు తెలిపారు.ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు,సిబ్బంది స్పందించి మురుగు కాలువలు నిర్మించి మురుగు నీరు ఇళ్లలోకి, రోడ్లమీద పారకుండా తగు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్ లో చేరిన మహాత్మానగర్ సర్పంచ్ పొన్నాల సంపత్.

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ గ్రామ సర్పంచ్ పొన్నాల సంపత్, కాంగ్రెస్ పార్టీలో చేరారు. రెండో విడుత పంచాయతీ ఎన్నికల్లో మహాత్మానగర్ గ్రామ సర్పంచ్ పదవికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన

పొన్నాల సంపత్ బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థిపై గెలుపొందారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం పనితీరు, కాంగ్రెస్ పార్టీ విధానాలు నచ్చి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నాయకత్వంలో పని చేయాలనే తలంపుతో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. బుధవారం ఎల్ఎండీ కాలనీలో ప్రజా భవన్ లో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆయనకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కుంట రాజేందర్ రెడ్డి, శ్రీగిరి రంగారావు, గోపు మల్లారెడ్డి, చింతల లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ గా గెలిచిన ఫీల్డ్ అసిస్టెంట్ సన్మానించిన మంత్రి పొన్నం ప్రభాకర్

చిగురుమామిడి, ప్రభాత వార్త:

చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామానికి చెందిన యువకుడు, విద్యావంతుడు, సామాజిక సేవకుడు అలువాల శంకర్ తన ఫీల్డ్ అసిస్టెంట్ వృత్తి నుండి సర్పంచ్ గా గెలుపొందారు. గ్రామానికి సేవ చేయాలని,

తెలంగాణ రాష్ట్రం లోనే ఉల్లంపల్లి గ్రామాన్ని గ్రామస్థుల సహకారం తో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలనే కసితో రాజకీయాల్లోకి రావడం జరిగిందని, ఈ నేపథ్యంలో గ్రామస్థులు తనను ఆదరించి, ఆశీర్వదించారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పరిపాలన చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతానని అంటున్నాడు. తాను కాంగ్రేస్ పార్టీ నుండి గెలుపొందిన సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ను బుధవారం పార్టీ క్యాంపు ఆఫీస్ లో కలిసి ఆశీర్వాదము తీసుకున్నట్లు ప్రభాత వార్తకు తెలిపాడు. మంత్రి పొన్నం ప్రభాకర్ నూతన సర్పంచ్ అలువాల శంకర్ ను శాల్వాతో సన్మానించారు. వారు మాట్లాడుతు కాంగ్రేస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్ద పీట వేస్తుందని మంత్రి అన్నారు.

కంచుకోటగా చెప్పుకున్న సిపిఐ ఖాళీ

ఎనమిది స్థానాల్లో టీఆర్ఎస్ విజయ ఢంకా

చిగురుమామిడి, ప్రభాత వార్త :

మొన్నటి స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తుడిచి పెట్టుకుపోయింది. కంచుకోటగా మొదటి నుంచి చెప్పుకున్న సిపిఐ పార్టీ శ్రేణులు గడిచిన 10 సంవత్సరాల నుంచి మెల్లమెల్లగా పార్టీ

ఉన్నతి తగ్గుముఖం పట్ట సాగింది. చిగురుమామిడి మండలంలో సిపిఐ అత్యంత పట్టుగా ఉన్నటువంటి గ్రామాలు రేకొండ చిగురుమామిడి ఇందుర్తి గ్రామాల్లో సైతం సిపిఐ అభ్యర్థులు గెలవకపోవడం బాధాకరం. ఇక గత పదేళ్లు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ ఈ సారి ఎనిమిది స్థానాల్లో తమ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకొని మండలంలో మరొకసారి కంచుకోటగా పదిలం అయ్యింది. అధికార కాంగ్రెస్ పార్టీ కేవలం ఏడు స్థానాలతో సరిపెట్టుకుంది. కేవలం ఒకే ఒక్క స్థానం బిజెపి అభ్యర్థిని గెలుచుకో వడంలో పట్టు సాధించింది. ప్రస్తుతం మండలంలో గట్టి పట్టుగా ఉన్నటువంటి టిఆర్ఎస్ పార్టీ భవిష్యత్తు ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో కూడా విజయ డంకా మోగించబోతున్నట్లు ఆ పార్టీ శ్రేణులు చెప్పకనే చెబుతున్నాయి. ప్రధానంగా చిగురుమామిడి మండలంలో ప్రస్తుతం రెండే రెండు పార్టీలు టిఆర్ఎస్ కాంగ్రెస్ మాత్రమే పోటీ పడనున్నట్లు పోటీ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. మొన్నటి సర్పంచి ఎన్నికల్లో ఘోర పరాభవం చెందిన సిపిఐ అంతర్మథనం లో పడ్డట్టుగా తెలుస్తోంది. అతి త్వరలో జరగబోయే ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో ఏ ఏ పార్టీలు తమ బలా బలాలు ఏ విధంగా వ్యూహరచన చేసి కంచుకోటలో పాగా వేస్తాయో చూడాలి.

వెల్దిలో యువకుడి మృతి..

మానకొండూర్, ప్రభాతవార్త :

మండల పరిధిలోని వెల్ది గ్రామంలో పినమల్ల సాయికిరణ్ (24) అనే యువకుడు మృతి చెందినట్లు బుధవారం తెలిపారు. వెల్ది గ్రామానికి చెందిన పినమల్ల సాయి కిరణ్ తన ఇంట్లో పడుకొని ఉన్న తన కుమారుడిని తండ్రి కొమరయ్య లేపినప్పటికీ లేవకపోవడంతో మృతి చెందినట్లు తెలిపారు. సమాచారం తెలుసుకున్న స్థానిక పోలీసులు గ్రామానికి చేరుకొని

సాయి కిరణ్ మృతి పట్ల వివరాలను అడిగి తెలుసుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి కుటుంబాన్ని గ్రామ సర్పంచ్ పెంచాల కిషన్ రావు పరామర్శించారు.

ప్రత్యేక కార్యాచరణతో అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

ప్రత్యేక కార్యాచరణతో గ్రామాల అభివృద్ధి సత్వరం సాధ్యపడుతుందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన పలు మండలాల సర్పంచులు,వార్డు సభ్యులు బుధవారం ఎల్ఎండీ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో తనను మర్యాదపూర్వకంగా కలిసేందుకు వచ్చినప్పుడు వారిని శాలువాలతో సత్కరించడమే కాకుండా గ్రామ పంచాయతీల అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారంపై సర్పంచులు,వార్డు సభ్యులు అనుసరించే విధానాలపై ఎమ్మెల్యే దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్నికల వరకే రాజకీయాలకు పరిమితం కావాలని, గ్రామాల అభివృద్ధి సర్పంచులు, ఉప సర్పంచులు రాజకీయాలకు అతీతంగా కలిసికట్టుగా పని చేయాలని కోరారు. పంచాయతీ పాలకవర్గాలు ప్రజలతో మమేకం కావాలని కోరారు. గ్రామాల అభివృద్ధి తనవంతు తోడ్పాటునందిస్తానన్నారు. అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన వారిలో ఇల్లంతకుంట మండలం సిరికొండ సర్పంచ్ గొడుగు విఠల్, రామోజీపేట సర్పంచ్ చొప్పరి భూమయ్య, అనంతారం సర్పంచ్ ఒల్లాల రజిత, తాళ్లపల్లి సర్పంచ్ మీసాల కనకరాజు, ఇల్లంతకుంట సర్పంచ్ మామిడి రాజు, మానకొండూర్ మండలం రంగపేట గ్రామ సర్పంచ్ కొత్త రాంరెడ్డి, ఉప సర్పంచ్ వేల్పుల కొమురయ్య, వార్డు సభ్యులు మర్రి రమ్య, గోపు రవళి, గుడాల మహేందర్, మర్రి సంపత్ రావు, రుద్రారం అశోక్, రుద్రారం లక్ష్మణ్, కొత్త శ్రీకాంత్ రెడ్డి, షేక్ కరీంబీ, నిజాయతీగూడెం గ్రామ సర్పంచ్ బోళ్ల సరితమురళీధర్,వార్డు సభ్యులు గుర్రం స్వప్నశ్రీనివాస్, బొలవేణి స్రవంతిఓదెలు, గడ్డి అయిలయ్య, తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామ సర్పంచు జింక మారుతి పలు గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు ఉన్నారు. అలాగే కేశవపట్నం గ్రామం సర్పంచుగా ఎన్నికైన రాజేంద్రప్రసాద్ (స్వతంత్ర) కూడా ఎమ్మెల్యేను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు ఊట్కూరి వెంకటరమణారెడ్డి, పార్టీ నాయకులు ఐరెడ్డి మహేందర్ రెడ్డి, గొల్లపల్లి శ్రీనివాస్, గొడుగు పోచాలు, దాసరి రాజయ్య, బాల కిషన్ రావు, పెంచాల రాజయ్య, ఆకుల బాపురావు, నీరటి మొగిలి, కనుకం రాజేశం, మ్యాదరి తిరుపతి, బాకారపు సమ్మయ్య, సంతోష్, కుమారస్వామి, మారెల్ల నాగిరెడ్డి, రేవెల్లి రాజలింగం, కంకణాల రవీందర్ రెడ్డి, పోలం పోచాలు తదితరులు ఉన్నారు.

సర్పంచ్ లుగా నాడు సతులు, నేడు పతులు

రెండవ సారి సర్పంచ్ లు గా ఆదరించిన గ్రామాలు

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండలంలో సర్పంచులుగా నాడు సతులు నేడు పతులకు మూడు గ్రామాల ప్రజలు ఆదరించి అభిమానించి గెలిపించారు. గాగ్గిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ గా నాడు పతి సన్నీళ్ళ వెంకటేశం ఉండగా నేడు సతి సన్నీళ్ల కవిత గెలుపొందారు. పీచుపల్లి గ్రామ సర్పంచ్ నాడు సతి పీచు లీల ఉండగా నేడు పతి పీచు సత్యనారాయణ రెడ్డి గెలుపొందారు.

గునుకులపల్లి గ్రామ సర్పంచ్ నాడు సతి గునుకుల అమూల్య ఉండగా నేడు పతి గునుకుల మధుసూదన్ రెడ్డి గెలుపొందారు. ఇలా మూడు గ్రామాల ప్రజలు మరొకసారి అదే కుటుంబానికి పరిపాలన అధికారం కట్టబెట్టడం అందరిని ఆశ్చర్యం లో పడవేసింది. ఈ సందర్భంగా మూడు గ్రామాల సర్పంచ్ లు ప్రభాత వార్త తో మాట్లాడుతూ తమ మీద ఉన్న అభిమానానికి కృతజ్ఞతలు తెలుపుతూ, మరో అయిదేళ్లు గ్రామానికి సేవ చేసే అదృష్టం కల్పించిన గ్రామస్థులకు రుణపడి ఉంటామని అంటున్నారు. ఇక తాజా ఉపసర్పంచ్ పదవి నుండి సర్పంచ్ గా రామంచ గ్రామ నూతన సర్పంచ్ గా ఒంటెల కిషన్ రెడ్డి గెలుపొందారు. ఇందుర్తి గ్రామ మాజీ ఉపసర్పంచ్ చింతపూల నరేందర్ నేడు నూతన సర్పంచ్ గా గెలుపొందారు. చిగురుమామిడి మాజీ ఎంపీటీసీ ఆకవరం భవాని నేడు నూతన సర్పంచ్ గా గెలుపొందారు. ఇక సుందరగిరి గ్రామ సర్పంచ్ గా జంగ శిరీష గెలుపొందగా వారి పతి ప్రస్తుతం చిగురుమామిడి మండల సింగిల్ విండో చైర్మన్ గా కొనసాగుతున్నారు. ఇలా ఒకే కుటుంబానికి వరుసగా రాజకీయ పదవులు అప్పగించడం వెనుక వారి సుపరిపాలన మార్కే ఇందుకు కారణం గా తెలుస్తోంది. చూడాలి భవిష్యత్తు అయిదేళ్ల లో వారి పరిపాలన ఏ విధంగా ఉండబోతుందో మరి.

హైదరాబాద్ క్రికెట్ మ్యాచ్ లో సత్తా చాటిన ప్రేమ్ సాయి

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

హైదరాబాదులో బుధవారం జరిగిన అండర్ 14 క్రికెట్ మ్యాచ్ లో కరీంనగర్ ఉమ్మడి జిల్లా తరఫున ఆడిన ప్రేమ్ సాయి సత్తా చాటాడు. నాలుగు వికెట్లు తీయడంతో పాటు 13 పరుగులు చేసి నాట్ అవుట్ గా నిలిచాడు. కరీంనగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ తో పాటు సుఫా క్రికెట్ అకాడమీ కోచ్ తదితరులు ప్రేమ్ సాయిని అభినందించారు.

హుజూరాబాద్ వార్త

ప్రశాంతంగా మూడవ విడత ఎన్నికల ప్రక్రియ

- పోలింగ్ తీరును పరిశీలించిన అబ్జర్వర్, ఎన్నికల అధికారి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

మూడవ విడత ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా కొనసాగుతుందని ఎన్నికల అబ్జర్వర్ రవి కిరణ్, జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు.మూడవ విడత ఎన్నికల నేపథ్యంలో దేవరుప్పుల, పాలకుర్తి మండలంలో పలు పోలింగ్ కేంద్రాలని ఎన్నికల అబ్జర్వర్, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా బుధవారం సందర్శించి ఓటింగ్

సరళిని, పోలింగ్ ఏర్పాట్లు, ఓటు వేసేందుకు ఏర్పాటుచేసిన ఓటింగ్ కంపార్ట్మెంట్, లైటింగ్, తాగునీరు, ఫస్ట్ ఎయిడ్ తదితర వివరాలను అలాగే పోలింగ్ కేంద్రాల పరిధిలో పరిస్థితులు, శాంతి భద్రతలు తదితర అంశాలను పరిశీలించారు. అధికారులతో మాట్లాడి ఓట్ల లెక్కింపునకు సంబంధించిన సూచనలు చేశారు.కౌంటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు సంబంధిత అధికారులకు పోలీస్ సిబ్బందికి పలు సూచనలను ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ, తహసీల్దార్‌లు, ఎంపీడీఓలు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

అధికారులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ఓటర్లు ఓటుహక్కును వినియోగించుకునేలా అధికారులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ అన్నారు. పాలకుర్తి మండలంలోని తొర్రూర్ (జె) గ్రామ పంచాయతీ, బొమ్మెర గ్రామ పంచాయతీల పరిధిలోని పోలింగ్ స్టేషన్లను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ బుధవారం సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా పోలింగ్ ప్రక్రియ సజావుగా కొనసాగుతున్న తీరును, పోలింగ్ సిబ్బంది విధుల నిర్వహణను, ఓటర్లకు కల్పిస్తున్న సౌకర్యాలను ఆయన సమగ్రంగా పరిశీలించారు. ఓటర్ల క్యూలైన్ నిర్వహణ, తాగునీరు-శౌచాలయ సదుపాయాలు, వృద్ధులు, దివ్యాంగులకు ర్యాంపులు, భద్రతా ఏర్పాట్లు, లైటింగ్ తదితర అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అధికారులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఎన్నికల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, శాంతియుతంగా జరగాలని ఆదేశించారు.

22న సర్పంచ్, వార్డుసభ్యుల పదవీ ప్రమాణ స్వీకారం

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

జనగామ టౌన్, డిసెంబరు 17 ప్రభాతవార్త :

ఈనెల 22వ తేదీన గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డులుగా గెలుపొందిన అభ్యర్థుల పదవీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా బుధవారం ఒక ప్రకటనలో తెలియచేశారు. ఇందుకు సంబంధిత అధికారులు తగిన ఏర్పాట్లు చేయాల్సిందిగా ఆదేశించినట్లు ప్రకటన ద్వారా తెలిపారు.

దేవాలయ పునఃనిర్మాణానికి రూ.1.20లక్షలు విరాళం

బచ్చన్నపేట, డిసెంబరు 17 ప్రభాతవార్త :

బచ్చన్నపేట మండలంలోని రామచంద్రాపురం గ్రామ శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయ పునఃనిర్మాణ కార్యక్రమంలో భాగంగా కుడికాల రవి వారి మిత్రులు నజుక ప్రవీణ్ కుబేడే, ప్రవీణ్ శామరావు కుబేడే దంపతులు రూ.1.20లక్షలు విరాళం అందించారు.

బలార్షా జిల్లా చంద్రపూర్ రాష్ట్రం మహారాష్ట్ర వాస్తవ్యులైన నజుక ప్రవీణ్ కుబేడే, ప్రవీణ్ శామరావు కుబేడే దంపతులు మన రామచంద్రాపురం గ్రామ శ్రీ శివ సీతారామాంజనేయ స్వామి దేవాలయమునకు స్టీల్ గ్రిల్స్ మూడు ప్రక్కల, శివ సీత రామాంజనేయ దేవాలయములకు మూడు గ్రిల్స్ డోర్స్ విరాళంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇందుకు గాను రూ.1,20లక్షలు విరాళముగా ఇవ్వనున్నట్లు తెలిపారు.

పెన్షనర్ల సమస్యలపై, హెల్త్ కార్డుల సాధనకు పోరాటం...

-- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిళి శ్రీపాల్ రెడ్డి

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

పెన్షనర్ల సమస్యలపై, పెన్షనర్లకు హెల్త్ కార్డుల కోసం ప్రభుత్వం పై పోరాటం చేసి ఒత్తిడి తెచ్చి సాధిస్తామని వరంగల్ - ఖమ్మం - నల్గొండ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిళి శ్రీపాల్ రెడ్డి అన్నారు. బుధవారం హుజూరాబాద్ పట్టణంలోని పెన్షనర్స్ భవనంలో పెన్షనర్స్ డే నిర్వహించారు. తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ హుజూరాబాద్ యూనిట్ అధ్యక్షుడు ఎండి. ఉస్మాన్ పాషా అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీపాల్

రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సభందర్భంగా ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి రెడ్డి మాట్లాడుతూ తాను కూడా ఎమ్మెల్సీగా పోటీ చేసే ముందు స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేసానని, తను కూడా ఒక విశ్రాంత ఉద్యోగినే అని, పెన్షనర్ నే అని అన్నారు. ప్రభుత్వం ఉద్యోగ విరమణ వయసు పెంచిన తర్వాత 2024 నుండి చాలా మంది ఉద్యోగ విరమణ చేస్తున్నారని తెలిపారు. కానీ ప్రభుత్వం నుండి వారికి చెల్లించాల్సిన బకాయిలు చెల్లించడం లేదని, ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు బెనిఫిట్స్ అందక ఇబ్బందులు పడుతున్నారని మానసిక ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారందరికీ ప్రభుత్వం వెంటనే బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పెన్షనర్లు ఐక్యతతో, సమన్వయంతో పనిచేసి తమ హక్కులు సాధించుకోవాలని అన్నారు. తాను పెన్షనర్లకు ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. పెన్షనర్ల సమస్యల పై ప్రభుత్వంతో చర్చిస్తామని, ఒత్తిడి తెస్తామని శ్రీపాల్ రెడ్డి స్పష్టం చేశారు. ఉస్మాన్ పాషా, గంజి జయవర్ధన్ ఆధ్వర్యంలో హుజూరాబాద్ యూనిట్ చేపడుతున్న కార్యక్రమాలు తెలుసుకున్న శ్రీపాల్ రెడ్డి వారిని ప్రత్యేకంగా అభినందించారు.

- 92 మంది పెన్షనర్లకు సన్మానం...

పెన్షనర్స్ డే సందర్భంగా 92 మంది పెన్షనర్లకు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ పింగిళి శ్రీపాల్ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. హుజూరాబాద్ లో పెన్షనర్స్ డే లో పాల్గొనడం తనకు ఆనందంగా ఉందని, మంచి కార్యక్రమాన్ని నిర్వహించారని ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేషన్ హుజూరాబాద్ యూనిట్ అధ్యక్షులు ఎండి. ఉస్మాన్ పాషా, ప్రధాన కార్యదర్శి గంజి జయవర్ధన్, ఉపాధ్యక్షులు కోయల్కర్ దుర్గాజి, మేడిశెట్టి నర్సయ్య, అసోసియేట్ అధ్యక్షులు వి. లక్ష్మయ్య, కార్యవర్గ సభ్యులు కె. ప్రభాకర్, జె. రామ్ రెడ్డి, జి. రాజయ్య, పి. లక్ష్మీనారాయణ, గణపతి రెడ్డి, కాసర్ల శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌లుగా గెలిచిన పీఏసీఎస్ డైరెక్టర్లకు సన్మానం

బచ్చన్నపేట, డిసెంబరు 17 ప్రభాతవార్త :

బచ్చన్నపేట మండలం పీఏసీఎస్ డైరెక్టర్లు ఉన్న ఇద్దరు డైరెక్టర్‌లు సర్పంచ్‌గా గెలుపొందిన తమ్మడపల్లి సర్పంచ్ బేజాడి సిద్ధులు, లింగంపల్లి సర్పంచ్ మద్దికుంట రాధారెడ్డి లను పిఏసిఎస్ పాలకవర్గం ఆధ్వర్యంలో సత్కరించి సన్మానించారు. సన్మానం చేసిన వారిలో పిఏసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, డైరెక్టర్లు వేముల లక్ష్మణ్ గౌడ్, దాసారం శ్రీనివాస్, కానుగంటి బాలచందర్, గడిపే ప్రభాకర్, భాస్కర్, సీఈఓ కాషా బాలస్వామి, పిఏసిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆశయాలకు అనుగుణంగా పాలన సాగిస్తున్నాం

■ ఎన్నికలు ఏవైనా విజయం కాంగ్రెస్ పార్టీదే

■ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలే కాంగ్రెస్ విజయానికి సోపానాలు

■ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ప్రజల ఆశయాలకు అనుగుణంగా పాలన సాగిస్తున్నామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో బుధవారం 3వ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎలిగేడు మండలంలోని తన స్వగ్రామం అయిన శివపల్లి గ్రామంలో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును . ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గంలో రెండు విడతలలో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఘనవిజయం సాధించారని, నేడు బుధవారం రోజున జరుగుతున్న 3వ విడత ఎన్నికలలో 91 గ్రామపంచాయతీలకు ఆరు గ్రామాలు ఏకగ్రీవం కాగా, 85 గ్రామాలకు అలాగే 610 వార్డులకు ఎన్నికలు జరుగుతున్నాయని, ఇందులో సైతం కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉదయం 7 గంటల నుండి పోలింగ్ ప్రారంభమైందని ప్రజలు పెద్ద ఎత్తున ఓట్లు వేసేందుకు బారులు తీరుతున్నారని తెలిపారు. నియోజకవర్గంలో ఒకటవ రెండవ విడత ఎన్నికలు పూర్తయి అని ప్రస్తుతం మూడో విడత జరుగుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో దూసుకు పోతుందని

రెండు సంవత్సరాల కాలంలో 10 సంక్షేమ కార్యక్రమాలను అమలు పరచామని మరో మూడు సంవత్సరాల కాలంలో ఇచ్చిన హామీలను అన్నింటిని అమలు పరుస్తామని తెలిపారు. ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని విశ్వసిస్తున్నారని మరో మూడు సంవత్సరాల కాలంలో గ్రామాలలో అభివృద్ధి జరిగేందుకు కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులను ప్రజలు గెలిపిస్తున్నారని తెలిపారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా గ్రామాలను అభివృద్ధి పరిచి రానున్న మూడు సంవత్సరాల కాలంలో సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తామని పేర్కొన్నారు. ఓటు హక్కు అనేది అందరి బాధ్యత అని ప్రజలంతా తమ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రామగుండం పోలీస్ కమిషనరేట్ సందర్శించిన మల్టీజోన్ ఐజి

-పంచాయతీ ఎన్నికల భద్రతా ఏర్పాట్లపై సమీక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం),

రామగుండం పోలీస్ కమిషనరేట్‌ను మల్టీజోన్1 ఇన్‌స్పెక్టర్ జనరల్ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి బుధవారం సందర్శించారు. పోలీస్ కమిషనరేట్ చేరుకున్న ఐజిని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం ఆర్మ్డ్ సాయిధ దళ సిబ్బంది గౌరవ వందనాన్ని స్వీకరించి, సిపి కార్యాలయంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణ, చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లు, సున్నిత/సాధారణ పోలింగ్ ప్రక్రియ, ఫలితాల వివరాలు, కమీషనరేట్ పరిధిలో శాంతి భద్రత పరిరక్షణ, నేర నియంత్రణ కోసం చేపట్టుతున్న ముందస్తు చర్యలపై తదితర అంశాలపై సిపితో చర్చించడం జరిగింది. శాంతి భద్రత పరి రక్షణలో

ఎటువంటి రాజీప డదని, నేరాల నివారణకు ఇంటె లిజెన్స్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని, అదే విధంగా పోలీస్ అధికారులు, సిబ్బంది క్రమశిక్షణ, ప్రజలతో సమన్వయం, గ్రామలను సం దర్శించి, ఇన్ఫర్మేషన్ వ్యవస్థ, నిఘా బలోపేతం చేయాలని ఐజి సూచించారు. తర్వాత కమిషనరేట్ పరిధిలో నిర్మాణం దశలో ఉన్న పోలీస్ కమీషనర్ నివాస గహ నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల పురోగతిపై వివరాలు తెలుసుకొన్నారు. పనులు నాణ్యతతో, నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని సూచించారు.

సర్పంచిని సన్మానించిన మంత్రి శ్రీధర్ బాబు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:

మండలంలోని మోట్ల పల్లి సర్పంచిగా ఎన్నికైన తుల మనోహర్ రావు ను ఐటీ మంత్రి శ్రీధర్ బాబును హైదరాబాదులోని మంత్రి నివాసంలో కలిశారు ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మనోహర్ రావును శాలువాతో సన్మానించి మిఠాయి తినిపించారు సర్పంచ్ మనోహర్‌రావు కూడా మంత్రి శ్రీధర్ బాబుకు బొకే అందించి శాలువతో సత్కరించారు గ్రామ అభివృద్ధికి నా వంతు సహ కారాలు అందిస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు సర్పంచ్ తెలిపారు

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:జగిత్యాల అసెంబ్లీ కన్వీనర్ న్యాయవాది చిలకమర్రి మధన్ మోహన్ (తాట్లవాయి,రాయికల్) తండ్రి పరంకుషం బుధవారం అనారోగ్యం తో మరణించగా వారి స్వగృహం ఐన జగిత్యాల అరవింద్ నగర్ లో వారి కుటుంబాన్ని పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ వెంట. కమటాల శ్రీనివాస్. అరవింద్ ఉన్నారు...

ఏరియా వర్క్ షాప్‌లో 56వ

వార్షిక భద్రతా పక్షోత్సవాలు

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని ఏరియా వర్క్‌షాప్‌లో 56వ వార్షిక భద్రతా పక్షోత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వర్క్‌షాప్‌లో భద్రత తనిఖీ బృందం కన్వీనర్ సిడబ్ల్యూసి జిఎం ఈఅండ్ఎం ఎన్.దామోదర్ రావు, కమిటీ సభ్యులు పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో తనిఖీ బృందం కన్వీనర్ దామోదర్ రావు మాట్లాడుతూ ఉద్యోగులు భద్రతపై ఏమాత్రం అశ్రద్ధ వహించరాదని, అనుక్షణం అప్రమత్తతో ఉంటూ భద్రతతో విధులు నిర్వహిస్తూ ఉత్పత్తి లక్ష్యాలను సాధించుకోవాలని అన్నారు. అందరం కలిసికట్టుగా పనిచేస్తూ అధికారులు సూచించిన సేఫ్టీ ఆపరేషన్ ప్రొసీజర్స్‌ను తప్పనిసరిగా పాటిస్తే సింగరేణి సంస్థను ప్రమాద రహిత సంస్థగా తీర్చి దిద్దవచ్చు అన్నారు. సీనియర్ ఉద్యోగుల సూచనలు సలహాలు తీసుకొని రక్షణ సూత్రాలను విధి నిర్వహణలో కచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కె.వేలాద్రి, జి.దామోదర్, ఆదినారాయణ, నాగసాయి ప్రదీప్, కె.సుధాకర్, ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, జిఎం సేఫ్టీ ఆర్జీ రీజియన్ మధుసూదన్ , డిజిఎం రాముడు, వర్క్‌షాప్ డిజిఎం రామ్ రెడ్డి, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సంతోష్ కుమార్ ఉన్నారు.

పెద్దపల్లి వార్త

సింగరేణి విశ్రాంతి ఉద్యోగుల మహా ఆత్మీయ సమ్మేళనం

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి సంస్థకు చెందిన 11 డివిజన్ల విశ్రాంతి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఉద్దేశించి మహా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు సింగరేణి ఆల్ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (రిజి. నెం. 94/2024) గోదావరిఖని ఇంచార్జ్ మహమ్మద్ రఫీ తెలిపారు.ముఖ్యంగా పెన్షన్‌ను ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి పెంచడం, హెల్త్ కార్డు పరిమితిని ప్రస్తుతం ఉన్న రూ.8 లక్షల నుంచి రూ.25 లక్షలకు పెంపు చేయడం, ఉచిత వైద్యం అందించడం, 50 శాతం కరువు భత్యంతో కూడిన పెన్షన్ అమలు చేయడం, 2016 నుంచి గ్రాట్యుటీ చెల్లింపు, కనీస పెన్షన్‌ను రూ.15,000గా నిర్ణయించాలనే డిమాండ్లపై చర్చించి తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమ్మేళనం ఈ నెల 29న సెంటనీరీ కాలనీ సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరగనుంది.ఈ సమావేశంలో విశ్రాంతి ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలపై విస్తృతంగా చర్చించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.అలాగే భవిష్యత్తు కార్యాచరణపై కూడా స్పష్టమైన నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. విశ్రాంతి ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

పోలింగ్ కేంద్రాలను సందర్శించిన పెద్దపల్లి డిసిపి

పెద్దపల్లి, ప్రభాతవార్త:

నేడు మూడవ విడతలో పెద్దపల్లి, సుల్తానాబాద్, ఓదెల, ఎలిగేడు మండలాల్లో ఎన్నికలు జరిగాయి. మూడో విడతలో ఎన్నికలు జరిగే గ్రామపంచాయతీలలో 91 సర్పంచ్ స్థానాలకు గాను ఆరు స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 85 సర్పంచ్ స్థానాలకు నేడు ఎన్నికలు కొనసాగుతున్నాయి. 852 వార్డు స్థానాలకు గాను 216 స్థానాలు ఏకగ్రీవం కాగా 636 వార్డు స్థానాలకు పోలింగ్ జరిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. పలు పోలింగ్ ంద్రాలను పెద్దపల్లి డిసిపి బి.రావ్ రెడ్డి పరిశీలించారు. పోలీస్ అధికారులను, సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. బందోబస్తు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డిసిపి రావ్ రెడ్డి మాట్లాడుతూ పెద్దపల్లి జోన్ పరిధిలో మూడో విడతలో పెద్దపల్లి, సుల్తానాబాద్, ఓదెల, ఎలిగేడు మండలాలలో ఎన్నికలు జరుగుతున్నాయని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలోని 4 మండలాలలో పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నట్లు తెలిపారు.

కాంగ్రెస్ కన్నాల గ్రామ ఇన్‌ఛార్జికి సన్మానం

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పాలకుర్తి మండలం కన్నాల గ్రామ సర్పంచ్‌గా కాంగ్రెస్ బలపరిచిన మల్క రామస్వామి గెలుపునకు కృషి చేసిన, కన్నాల గ్రామ ఇన్‌ఛార్జి గుండేటి రాజేష్‌ను, నాగార్జునను గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ సయ్యద్ చాంద్ పాషా, వార్డు మెంబర్లు ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి దేవి స్రవంతి, మాజీ సర్పంచ్ చంద్రకళ, సీనియర్ నాయకులు ఎండి.ఫయాజ్, బూర్ల నారాయణ, డాక్టర్ శ్వేత తిరుపతి తదితరులున్నారు.

మృతుల కుటుంబాలకు బీర్ల ఫౌండేషన్ సాయం

రాజాపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త :

రాజాపేట మండలం చల్లూరు గ్రామంలో ఇటీవల మరణించిన పోతరాజు గౌరయ్య,గ్యార చంద్రయ్య, మోరిగాడి లావణ్య ల కుటుంబాలను బుధవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు శాగ నవీన్ యూత్,అధ్యక్షులు నంగునూరు మనీ ఆధ్వర్యంలో పరామర్శించారు.ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత సహకారంతో కుటుంబానికి 50 కిలోల చొప్పున బియ్యం అందజేశారు. ఈ కార్య క్రమంలో చల్లూరు గ్రామ సర్పంచ్ భీమగాని రూప బాల నరసయ్య, ఉప సర్పంచ్ బొంత సుధాకర్, పాల సొసైటీ చైర్మన్ గుంటి శ్రీరాములు ,గ్రామాశాఖ అధ్యక్షులు శాగ నవీన్. కాంగ్రెస్ యూత్ శాఖ అధ్యక్షుడు నంగునూరి మనీ గౌడ్, కొండపాక మధు. బొడ్డు సురేష్, పెంట శ్రీహరి, 4వ, వార్డు మెంబర్ సొల్లేటి కవిత స్వామి, బైకని సత్తయ్య, గుంటి బిక్షపతి, చిట్కూరు గౌరయ్య, కోట మల్లేష్, గుజ్జుక ఉపేందర్, మీసా కృష్ణ, కొండమడుగు జాంగిర్,బొంత ప్రవీణ్ , బడే శివ, ఎండీ. సైదులు , సార్ల రాములు, కొంగర స్వామి, చాడబంగారి, ఎర్ర శ్రీకాంత్, సి.హెచ్.భరత్. గణపురం సాగర్. కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రేణికుంట సర్పంచ్‌కు బి ఆర్ ఎస్ నాయకుల సత్కారం

రాజాపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త :

రాజాపేట మండలం రేణిగుంట గ్రామ సర్పంచిగా ఎన్నికైన కర్రె వెంకటేశం ను బుధవారం గ్రామస్తులతో పాటు టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు శాలువాలతో సత్కరించి అభినందించారు. మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, జలసాధన సమితి మండల కన్వీనర్ ఎర్రగోకుల జస్వంత్, మాజీ ప్రజాప్రతినిధుల ఫోరం జిల్లా అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు. సర్పంచ్ గా ఎన్నికైన కర్రె వెంకటేష్ దంపతులను రాజపేట మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్ బుధవారం యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి శేష వస్త్రంతో సన్మానించారు. అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమములో ఠాకూర్ హిమ్మత్ సింగ్ , సిలివేరు ఆంజనేయులు పాల్గొన్నారు.

నేడు రాజాపేటలో ఉచిత వైద్య శిబిరం

రాజాపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త :

రాజాపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో మొలుగు హస్మా హోమియోపతి మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ ఎక్కల దేవి ఉమేష్ కోరారు. బుధవారం రాజాపేట మండల కేంద్రంలో హస్మా హోమియోపతి మెడికల్ కళాశాల విద్యార్థులు ఇంటింటి సర్వే నిర్వహించి మెడికల్ క్యాంపు పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ సర్వ రోగాలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఉప్పుల రమేష్‌ను అభినందించిన సిపి సజ్జనర్

చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి పట్టణానికి చెందిన ఉప్పుల రమేష్ ను హైదరాబాద్ సి పి సజ్జనర్ అభినందించారు నేటి యువత చెడు మార్గాలకు బానిస అవుతూ వారి భవిష్యత్తును అంధకారంలోకి నెట్టుకుంటున్న సందర్భాలు అనేకం ఉన్నాయి ఈ నేపథ్యంలో చొప్పదండి పట్టణానికి చెందిన ఉప్పుల రమేష్ డ్రగ్స్ పై రాసిన పాటలకు సీపీ సర్జనార్ ప్రశంసల జల్లులను కురిపించి ఆయనను ప్రత్యేకంగా అభినందించారు నేటి కాలంలో డ్రగ్స్‌కు. యువత బానిసలవుతున్నారని.. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ఆందోళన వ్యక్తం చేశారు. న్యూఇయర్ వేళచాలా పెద్ద ఎత్తున డ్రగ్స్ మార్కెట్లోకి వస్తున్నాయని ఇది చాలా ఆందోళన కలిగించే విషయమన్నారు. డ్రగ్స్‌కు కట్టడి వేయాలంటే పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు అవ సరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న యువ బృందాన్ని ఆయన అభినందించారు. ఈ క్రమంలో యువతలో డ్రగ్స్, గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల మీద అవగాహన కోసం తన పాటతో కలం కదిలించిన రచయిత ఉప్పుల. రమేష్ కుమార్‌ను ప్రత్యేకంగా అభినందించారు. రమేష్ కుమార్ రచించి, స్వర పరిచిన ఖి మత్తు.. మత్తు.. మత్తు.. గమ్మత్తుఖి పాటను ఆయన ఆవిష్క రించారు. యువతలో ఇలాంటి పాటల ద్వారా చైతన్యం వస్తుందని.. తద్వారా డ్రగ్స్ అనే మహమ్మారికి దూరంగా ఉంటారని సజ్జనార్ అభిప్రాయ పడ్డారు. అంతే కాదు డ్రగ్స్ తీసుకుంటే ఏం జరుగుతుందనే విషయాన్ని రమేష్ కుమార్ తన పాటలో చక్కగా యువతకు అవగతమయ్యే విధంగా రాశారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో స్వాధ్యాయ స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ డా. సాయి ఆచార్య, కో ఫౌండర్ నరేష్ పాల్గొన్నారు. చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి పట్టణ శాఖ అధ్యక్షులు మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్లగంగయ్య గౌడ్ జిల్లా అధికార ప్రతినిధి కొట్టే అశోక్ జిల్లా నాయకులు కొట్టే చంద్రయ్య తదితరులు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు

మహాత్మా గాంధీ పేరు తొలగిస్తే ఉరుకునే ప్రసక్తే లేదు

– నీలం పద్మ వెంకటస్వామి

ఆలేరు, డిసెంబర్ 17, ప్రభాతవార్త : గ్రామీణ ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరును తొల గించాలనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయం సరైనది కాదని ఆలేరు మాజీ జెడ్పిటిసి, యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి తీవ్రంగా విమర్శించారు. బుధవారం ఆలేరు పట్టణం లో విలేకర్ల సమావేశంలో ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. మహాత్మా గాంధీ గారు దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహనీయుడని, అలాంటి వ్యక్తి పేరును ప్రజల సంక్షేమ చట్టం నుంచి తొలగించేందుకు కేంద్రంలోని బీజేపీ పాలకులు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆమె ఆరోపించారు. ఎంజిఎన్ ఆర్ఈజిఎ చట్టం దేశవ్యాప్తంగా ప్రజల ఉద్యమాల ఫలితంగా రూపు దిద్దుకున్న చారిత్రాత్మక చట్టమని పద్మ పేర్కొన్నారు. ప్రతి చేతికి పని, పనికి పూర్తి వేతనం అనే హామీని ఈ చట్టం అందించిందని, గ్రామీణ భారతంలో పని కోరుకునే ప్రతి ఒక్కరికీ చట్టబద్ధమైన హక్కును కల్పించిందని తెలిపారు. దేశవ్యాప్తంగా ఏడాదికి 100 రోజుల ఉపాధి హామీ ఇవ్వడమే కాకుండా, వికేంద్రీకృత పాలనను బలోపేతం చేసి, మహిళలు మరియు భూమిలేని పేదలను శక్తివంతం చేసిందన్నారు. హాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని బలహీన పరచేందుకు కేంద్ర ప్రభుత్వం బిల్లులు ప్రవేశపెట్టడం అత్యంత ఆందోళనకరమైన, ఉద్దేశపూర్వక అడుగుగా ఆమె అభివర్ణించారు. దేశంలో అత్యంత గుర్తింపు పొందిన హక్కుల ఆధారిత సంక్షేమ చట్టం నుంచి జాతిపిత పేరును తొలగించడం రాజకీయ ప్రయోగమని దుయ్యబట్టారు. కేంద్రం తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాలు ప్రజా వ్యతిరేకమని పేర్కొన్న నీలం పద్మ వెంకటస్వామి, కాంగ్రెస్ పార్టీ పక్షాన కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు..

మంచి ఆహార పదార్థాలను తీసుకుంటేనే ఆరోగ్య భద్రత

విద్యా దరి చైర్మన్ జువ్వాడి వెంకటేశ్వరరావు

కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త. మంచి ఆహార పదార్థాలను తీసుకుంటేనే ఆరోగ్య భద్రత కలుగుతుందని విద్యా దారి ఉన్నత పాఠశాల చైర్మన్ జువ్వాడి వెంకటేశ్వరరావు అన్నారు ఈ మేరకు పాఠశాలలో ఫుడ్ పిస్తా పేరుతో ఆహార పదార్థాల ప్రదర్శనను పాఠశాలలో నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులు 621 రకాల వంటకాలను వండి ప్రదర్శించారు ఈ సందర్భంగా ఆయన ఈ వంటకాలను పరిశీలించి రుచులను చూశారు అనంతరం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మంచి ఆహార పదార్థాలను తీసు కుంటేనే ఆరోగ్యం కుదురుగా ఉంటుందని అన్నారు పౌష్టికాహారం తీసు కుంటేనే మనుషులో మానసిక శారీరక ఎదుగుదల ఉంటుందని అన్నారు విద్యార్థులు జ్ఞాపకశక్తిని మరింత పెంపు చేసుకోవాలంటే మంచి ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు ఈ సందర్భంగా తెలంగాణ సాంప్రదాయ బద్ధమైన వంటలను వండి ప్రదర్శించారు వీటితోపాటు వినూతన రీతిలో పలు వంటకాలను ప్రదర్శించారు టిఫిన్స్ స్నాక్స్ భోజనాలకు సంబంధించిన వంటలను ప్రదర్శించారు వంట వండిన వారిని చైర్మన్ వెంకటేశ్వరరావు ప్రత్యేకంగా అభినందించారు విద్యార్థులకు ఆహారపు అలవాట్లు పద్ధతులు తెలియాలని ఉద్దేశ్యంతో తమ పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జువ్వాడి హరిచరణ్ రావు జువ్వాడి మోనిక రావుప పలువురు ఉపాధ్యాయ సిబ్బంది తల్లిదండ్రులు పాల్గొన్నారు

సింగారం శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో సన్మానం.

రాజాపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త: రాజాపేట మండలం సింగారం శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో బుధవారం సర్పంచ్ వార్డు సభ్యులుగా ఎన్నికైన వారిని శాల్వలతో సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు సర్పంచ్ కొండ ప్రమీల, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

జనరల్ స్థానాలలో సత్తా చాటిన బీసీలు, ఎస్సీలు

రాజాపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త

రాజాపేట గ్రామపంచాయతీ ఎన్నికల్లో జనరల్ స్థానాలలో రెడ్డి సామాజిక అభ్యర్థులపై గెలుపొంది బీసీలు ఎస్సీలు సత్తా చాటారు. 23 గ్రామ పంచాయతీల గాను 10 జనరల్ స్థానాలకు కేటాయించారు. మల్లె గూడెం, కొండ్రెడ్డి చెరువు గ్రామపంచాయతీలు ఏకగ్రీవం కాగా మిగతా గ్రామపంచాయతీలో ఎన్నికల నిర్వహించారు. నర్సాపురం, రఘునాథపురం గ్రామపంచాయతీలు జనరల్ స్థానానికి కేటాయించినప్పటికీ రెడ్డి సామాజిక వర్గం ఎన్నికల బరిలో నామినేషన్లు దాఖలు చేసినప్పటికీ బీసీల ప్రాబల్యం ఉన్నందున రెడ్డి సామాజిక వర్గ అభ్యర్థులు ఉపసంహరించుకోగా బీసీ అభ్యర్థులు సర్పంచిగా నెగ్గారు. అదేవిధంగా బూరుగుపల్లి, కాల్వపల్లి జనరల్ స్థానాల్లో రెడ్డి సామాజిక వర్గ అభ్యర్థులను చిత్తు చేసి ఎస్సీ అభ్యర్థులు విజయ డంకా మోగించారు. జనరల్ స్థానలైన లక్ష్మక్క పల్లి, కొత్తజాల, నమిల, సోమారం గ్రామాల్లో సైతం రెడ్డి సామాజిక వర్గ అభ్యర్థులపై బీసీలు గెలిచి సత్తా చాటారు.

కమలాపూర్‌లో ఉపసర్పంచ్
ఎంపిక విషయంలో వాగ్వివాదం
గ్రామస్తులపై పోలీసుల లాఠీ చార్జ్

ధర్మపురి, ప్రభాతవార్త:

ధర్మపురి మండలం, కమలాపూర్ గ్రామంలో బుధవారం గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఉప సర్పంచ్ ఎంపికపై వార్డు సభ్యుల మధ్య వాగ్వివాదం జరగగా, పోలింగ్ కేంద్రం వద్ద సమూహంగా ఉన్న వ్యక్తులపై స్థానిక పోలీసులు లాఠీ ఛార్జ్ చేయడంతో కమలాపూర్ గ్రామపంచాయతీ ఎన్నిక చర్చనీయంగా మారింది. గ్రామస్తులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా కుమ్మరి తిరుపతి విజయం సాధించగా, ఉపసర్పంచ్ ఎంపిక గురించి ఇరువురి అభ్యర్థుల ప్యానెల్ కు చెందిన కొందరు వార్డు సభ్యులు కలిసి వేలంపాట నిర్వహించేందుకు ప్రయత్నించారు. వేలంపాటను కొందరు సమర్థించగా, మరికొందరు వ్యతిరేకించడంతో ఇరువురి ప్యానెల్ వార్డు సభ్యుల మధ్య వాగ్వివాదం జరిగింది. అప్పటికే గెలుపొందిన సర్పంచ్ తిరుపతి మద్దతు దారులైన యువకులు,మహిళలు తిరుపతిని అభినందించడానికి పోలింగ్ కేంద్రం వద్దకు చేరుకున్నారు. మరోవైపు వాగ్వివాదానికి దిగిన వార్డు సభ్యులు పరస్పరం వాదిస్తూ, గదిలోనుండి పోలింగ్ కేంద్రం ముందుకు వచ్చారు. అక్కడున్న వారిలో కొందరు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో స్థానిక ఎస్ఐ మహేష్ తో పాటు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని వారిపై లాఠీచార్జ్ చేయడంతో యువకులు పారిపోయారు. కొందరి మహిళలకు సైతం లాటి దెబ్బలు తగలడంతో స్థానికులు పోలీసులతో వాదనకు దిగారు. అనంతరం పోలీసుల తీరు పట్ల నిరసన వ్యక్తం చేస్తూ ధర్నా నిర్వహించేందుకు ప్రయత్నించగా విషయం తెలుసుకున్న సీఐ రాం నర్సింహారెడ్డి సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని వారని సముదాయించి గొడవను సర్దుమనిగించారు. కాగా పోలీసుల లాఠీచార్జ్ తీరు పట్ల స్థానికులు విమర్శలు వ్యక్తం చేశారు. ఈ విషయమై ఎస్ఐ మహేష్ ను ఫోన్ ద్వారా సంప్రదించేందుకు ప్రయత్నించగా స్పందించలేదు.

ఉపసర్పంచ్‌లు వీరే

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త :

మండలంలోని 28 గ్రామపంచాయతీలకు ఉపసర్పంచ్‌లు ఎన్నికయ్యారు. ఇటీవల మొదటి విడుత పంచాయతీ ఎన్నికలలో భాగంగా సర్పంచ్ ఫలితాలు వెల్లడైన సంగతి తెలిసిందే. అయితే వార్డు సభ్యులంతా కలిసి ఉపసర్పంచ్‌లు ఎన్నుకున్నారు.మామిడిపల్లి కులేరు పవిత్ర, నిజామాబాద్ లంబ రాజు,గోవిందరావుపేట తండా లావుడ్య శ్రీనివాస్, వట్టిమల్ల గంగారామ్ సంపత్,గొల్లపల్లి(వట్టిమల్ల బండ గణేష్, కమ్మరిపేట తండా మాలోతు లక్ష్మ,భూక్యరెడ్డి తండా లకావత్ రాజు, మరిమడ్ల అక్కనపల్లి శేఖర్, అజ్మీరా తండా అజ్మీరా కిషన్,ఊరుతండా అజ్మీరా జెబ్బర్, నిమ్మపల్లి మానుక సత్యం,.కొండాపూర్ పుంద్ర రాజిరెడ్డి, వేంకట్రావుపేట బుట్ట వంశీ,కోనరావుపేట జింక రేవతి,ఏగ్లాస్పూర్ నామ వసంత, శివంగాళపల్లి పుట్ట లావణ్య,మల్కపేట కట్టె బీరయ్య, ధర్మారం వెలిశాల శ్రీనివాస్, మర్తనపేట బోనాల పునిత్, రాజన్నగొల్లపల్లె ఏషా ప్రవళి, కొలనూర్ బిట్ల బాబు, రామన్నపేటకొలనూర్ రాంరెడ్డి,నాగారం కాయితోజు కీర్తన, పల్లిముక్త వాసంపెల్లి శ్రీనివాస్,సుద్దాల శ్రీరామోజు సాయి,మంగళ్లపల్లి బాదినేని మురళి,కనగర్తి వంగపల్లి శేఖర్, బావుసాయిపేట తిక్కల నవీన్

లైంగిక వేధింపుల అవగాహనలో భాగంగా రంగోలి

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 17 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయ లైంగిక వేధింపుల వ్యతిరేక సెల్ ఆధ్వర్యంలో బుధవారం విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కాలేజీ (కో ఎడ్యుకేషన్) లో లైంగిక వేధింపుల వ్యతిరేక సెల్ అవగాహనాలో భాగంగా రంగోలి కార్యక్రమం నిర్వహించినట్టు అందులో 18మంది విద్యార్థినిలు పాల్గొన్నట్లు తెలిపారు. వివిధ సామజిక, మహిళా సాధికార అంశాల పై రంగు రంగుల రంగవల్లులు వేసినట్టు, 18వ తేదిన క్యాంపస్, మహిళా ఇంజనీరింగ్ కాలేజీ, క్యాంపస్‌లోని వివిధ విభాగాల విద్యార్థిని లకు ఇంగ్లీష్ విభాగంలో నిర్వహిస్తునట్టు, 5నిమిషాల వ్యవధిగల షార్ట్ ఫిలిం పోటిగా నిర్వహిస్తునట్టు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనాలని, విజేతలకు ఈనెల 20వ తేదిన సెనెట్ హాల్‌లో జరుగు ప్రత్యేక కార్యక్రమం లో బహుమతులు ప్రధానం చేస్తామన్నారు.

పెద్దపల్లిలో ప్రశాంతంగా గ్రామ పంచాయతీ ఎన్నికలు
22 స్థానాలను కైవసం చేసుకున్న
కాంగ్రెస్ బిఆర్ఎస్ 5, బిజెపి 2, ఒక ఇండిపెండెంట్

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి మండలంలో 30 గ్రామ పంచాయతీలకు 3వ విడత కింద గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఉదయం 7గంటలకు పోలింగ్ ప్రారంభమై మధ్యాహ్నం 1గంట వరకు కొనసాగింది. ఉదయం మంద కోడిగా సాగిన ఓటింగ్, మధ్యాహ్నం వరకు పుంజుకుంది. మధ్యాహ్నం 1గంటలకు పోలింగ్ ముగిసింది. అనంతరం 2గంటల నుంచి కౌంటింగ్ ప్రక్రియను ఎన్నికల అధికారులు ప్రారంభించారు. ముందుగా వార్డు మెంబర్లు, అనంతరం సర్పంచ్‌ల ఓట్లను లెక్కించి, ఫలితాలను ప్రకటించారు. అందుగులపల్లి గ్రామ సర్పంచ్‌గా గుర్రపు అంజయ్య (కాంగ్రెస్), అదేవిధంగా అప్పన్నపేట ఆరే సంతోష్ (కాంగ్రెస్), భోజన్నపేట బండారి త్రివేణి (కాంగ్రెస్), బొంపల్లి దాడి మోనిక (బిజెపి), బ్రాహ్మణపల్లి మేకల రోజా రాణి (స్వతంత్ర), చీకురాయి ఓదెల శ్రీనివాస్ (కాంగ్రెస్), దేవునిపల్లి బొక్కల రేఖ (కాంగ్రెస్), గోపయ్యపల్లి బాణావత్ అంజి నాయక్ (కాంగ్రెస్), గౌరెడ్డిపేట కొమ్ము సుజాత (కాంగ్రెస్), గుర్రాంపల్లి తొగరి సంపత్ (కాంగ్రెస్), హన్మంతునిపేట మెడగోని శ్రీనివాస్ (కాంగ్రెస్), కనగర్తి ఎడెల్లి శ్రీదేవి (కాంగ్రెస్), కాపులపల్లి మేదరవేన మల్లేష్ (కాంగ్రెస్), కాసులపల్లి గద్దల రాజశేఖర్ (బిఆర్ఎస్), కొత్తపల్లి పెరిక రిబ్కా (కాంగ్రెస్), కుర్మపల్లి గొర్రె లక్ష్మ (కాంగ్రెస్), మారెడుగొండ దేవేంద్ర నాగరాజు (కాంగ్రెస్), మూలసాల జూపాక శ్వేత (బిఆర్ఎస్), ముత్తారం నలగొండ కుమార్ గౌడ్ (కాంగ్రెస్), నిమ్మనపల్లి వేల్పుల రమేష్ (బిజెపి), నిట్టూరు ఆకుల సువర్ణ శ్రీనివాస్ (బిఆర్ఎస్), పాలితం వెలిచాల రాజయ్య (కాంగ్రెస్), పెద్దబొంకూర్ కల్వల తిరుపతి (కాంగ్రెస్), పెద్దకల్వల నార్ల కనకమ్మ (బిఆర్ఎస్), రాఘవాపూర్ తాటిట్టి చామంతి శ్రీకాంత్ (బిఆర్ఎస్), రాగినేడు సోమ కుమార్ (కాంగ్రెస్), రాంపల్లి కనపర్తి సంపత్ రావు కాంగ్రెస్ (ఏక గ్రీవం), రంగాపూర్ గంట రమేష్ (కాంగ్రెస్), సబ్బితం నూనె సరోజన రమేష్ (కాంగ్రెస్), తుర్కలమద్దికుంట గోగు రాజయ్య (కాంగ్రెస్) విజయం సాధించారు.

వేములవాడ వార్త

వృద్ధురాలిని వీల్ చైర్‌లో తీసుకెళ్లి
ఓటు వేయించిన ఎస్.ఐ వెంకట్రాజం

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

ఎన్నికల విధుల్లో బిజీగా ఉంటూనే పోలీసులు తమలోని మానవత్వాన్ని చాటుకుంటున్నారు. మూడో దశ ఎన్నికలలో భాగంగా ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపురం గ్రామంలోని పోలింగ్ కేంద్రం వద్ద ఒక వృద్ధురాలు తన ఓటు హక్కును వినియోగించుకోవడానికి పోలింగ్ కేంద్రానికి చేరుకుంది.అయితే వయస్సు పై బడటంతో ఆమె నడవలేక ఇబ్బంది పడుతుండటంతో అక్కడే విధుల్లో ఉన్న వేములవాడ రూరల్ ఎస్.ఐ వెంకట్రాజం గమనించారు.వెంటనే స్పందించిన ఆయన స్వయంగా ఆమెను వీల్ చైర్ లో పోలింగ్ కేంద్రం లోపలికి తీసుకెళ్లారు.ఆమె ఓటు వేసే ప్రక్రియ పూర్తయ్యే వరకు దగ్గరుండి సాయం అందించారు.ఖాకీ డ్రెస్సులో ఉన్నది కేవలం రక్షకులే కాదు సేవా దృక్పథం ఉన్న మనుషులని ఆయన మరోసారి నిరూపించారు.

నూతనంగా ఎన్నికైన
సర్పంచులకు సన్మానం

చందుర్తి,డిసెంబర్ 17: ప్రభాతవార్త:

చందుర్తి మండల వ్యాప్తంగా ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందిన బీఆర్ఎస్ పార్టీ సర్పంచులు,ఉపసర్పంచుల, వార్డుసభ్యులకు,బుధవారం మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య ఘనంగా శాలువాతో సన్మానించారు,ఈ సందర్భంగా చిలుక పెంటయ్య మాట్లాడుతూ ప్రజా జీవితంలో ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలియజేశారు. సర్పంచులు బాధ్యతాయుతంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని పేర్కొన్నారు. బీఆర్ఎస్ మద్దతుతో నిలిచిన సర్పంచ్ వార్డు సభ్యులను గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు మరాటి మల్లిక్,సర్పంచులు చిలుక మల్లీశ్వరిఅంజిబాబు,కపిల్ల శంకర్,నరేష్, షహనాజ్ సమీర్, పోతరాజు భారతినగేష్, మందాల శారద,లు మాజీ సర్పంచ్ దమ్మ ఆనంద్, మాజీ కోఆప్షన్ సభ్యుడు బత్తుల కమలాకర్ తో పాటు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. అనంతరం సహపంక్తి భోజనాన్ని ఏర్పాటు చేశారు

గోల్లపల్లిలో కొనసాగిన కాంగ్రెస్ హవా

80 శాతం పోలింగ్ నమోదు

గొల్లపల్లి, ప్రభాతవార్త:

మండలంలో మూడవ విడత స్థానిక సంస్థల ఎన్నికలు బుధవారం ప్రశాంతమైన వాతావరణం లో జరిగాయి.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా పోలీసులు పట్టిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. మండలంలో 27 గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరగగా మొత్తం ఓటర్లు 39658 లకు 32 వేల మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా అధిక సంఖ్యలో మహిళలు ఓటు హక్కు వినియోగించుకున్నారు.సర్పంచ్ లుగా గెలుపొందిన వారి వివరాలు గొల్లపల్లి లోగొల్లపల్లి నల్ల నీరజ సతీష్ రెడ్డి (స్వతంత్ర్య),భీంరాజ్ పల్లి సర్పంచ్(స్వతంత్ర),లక్ష్మీపూర్ కాసం రాజశేఖర్ (స్వతంత్ర్య),వెంగలాపూర్ మామిడిపల్లి రాంరెడ్డి (స్వతంత్ర),గంగాదేవి పల్లె కోలకాని జలంధర్ (కాంగ్రెస్), రంగధాముని పల్లి జెల్ల అఖిల అనిల్ (కాంగ్రెస్),నందిపల్లి ఈర్నాల విజయ(కాంగ్రెస్), గోవిందుపల్లె మ్యాక స్వామి (కాంగ్రెస్), దట్నూర్ బెక్కం గంగారం (కాంగ్రెస్), రాఘవపట్నం కాసారపు భవాని అరవిందు గౌడ్ (కాంగ్రెస్), బీబీ రాజు పల్లి ఓరగంటి తిరుపతి (కాంగ్రెస్), బొంకూర్ ముల్కల శిరీష శ్రీనివాస్ (కాంగ్రెస్),అగ్గిమల్ల కంకణాల వసంత (కాంగ్రెస్),తిరుమలాపూర్ పిడి కాశఅంజలి గంగాధర్ (కాంగ్రెస్),చెందోలి జక్కుల దస్తగిరి(కాంగ్రెస్), వెనుగుమట్ల నక్క ప్రవంతి (కాంగ్రెస్),చిల్వాకోడుర్ దాసరి తిరుపతి (కాంగ్రెస్), లోతునూర్ ఆకుల సుమన్ (కాంగ్రెస్), దమ్మన్నపేట ముదాం పావని,అబ్బాపూర్ చిట్యాల సౌందర్యసురేష్ (భారస),గుంజపడుగు నవ్వ అంజయ్య (బారస), శంకర్రావుపేట గోలి గంగారెడ్డి (బారస), ఆత్మకూర్ రాజం పోసవ్వ,ఇస్రాజ్ పల్లె గోస్కుల జలంధర్ (బారస),శ్రీరాములపల్లి సల్లురి శోభన్ గౌడ్ (బారస)మల్లన్నపేట సిద్ధెంకి లక్ష్మి,మల్లారెడ్డి(బారస), గెలుపొందారు.

మంథని వార్త

ముందస్తు క్రిస్మస్ సంబురాలు

ముత్తారం, ప్రభాతవార్త:

మంథని పాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ముత్తారం మండల కేంద్రంలోని కల్వరి చర్చిలో బుధవారం ముందస్తుగా క్రిస్మస్ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంథని నియోజకవర్గ ప్రెసిడెంట్ ఐతు డేవిడ్ మాట్లాడుతూ క్రిస్మస్ సందేశాన్ని వినిపించారు. అనంతరం కేక్ కట్ పంచి, వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంథని పాస్టర్ ఫెలోషిప్ ఉపాధ్యక్షులు శనిగరపు జయరాజ్, జనరల్ సెక్రటరీ కన్నూరి అశోక్, కోశాధికారి ఆరమల్ల ¿దెవకృపాకర్, సభ్యులు చెరుకు సుదర్శన్, కాసిపేట జోసప్, మంథని నవీన్, కాసిపేట ఎస్తేర్ పాల్గొన్నారు.

సర్పంచ్‌ల బాధ్యతల స్వీకరణ వాయిదా

-ఈ నెల 22కు మార్పు

ముత్తారం, ప్రభాతవార్త:

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచ్‌లకు ఈ నెల 20న ప్రమాణ స్వీకారం, బాధ్యత స్వీకరణ నిర్వహించాల్సి ఉండగా వాయిదా పడింది. ఈ నెల 20న సరైన ముహూర్తాలు లేవని, తేదీని మార్చాలని వచ్చిన విజ్ఞప్తుల మేరకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ తేదీని 22కు మార్చగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లందరూ ఆ రోజే బాధ్యతలు స్వీకరించనున్నారు.

మూడో విడత సర్పంచ్ ఎన్నికలలో

కాంగ్రెస్ హవా

సుల్తానాబాద్ , ప్రభాతవార్త:

మూడో విడత సర్పంచ్ ఎన్నికలలో భాగంగా బుధవారం జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు అత్యధికంగా గెలుపొందగా బి ఆర్ ఎస్ కు చెందిన కొందరు గెలుపొందారు. నరసయ్య పల్లి సర్పంచిగా జూపల్లి తిరుమల్ రావు (కాంగ్రెస్), బొంతకుంటపల్లి సర్పంచ్ గా పోలాడి రంగారావు (కాంగ్రెస్), భూపతిపూర్ సర్పంచ్ గా పోచంపల్లి చిన్నయ్య (కాంగ్రెస్), గర్రెపల్లి సర్పంచ్ గా వీరగోని రమేష్ గౌడ్ (కాంగ్రెస్), మియాపూర్ సర్పంచ్ గా మేకల పోశం (కాంగ్రెస్), చిన్నకల్వల సర్పంచ్ గా ఏరుకొండ ప్రవంతి (కాంగ్రెస్), దేవునిపల్లి సర్పంచ్ గా అట్ల కుమార్ (కాంగ్రెస్), చిన్న బొంకూర్ సర్పంచ్ గా అబ్బోజు కవిత (కాంగ్రెస్), తొగర్రాయి సర్పంచిగా చిలుక ప్రవంతి (కాంగ్రెస్), అల్లిపూర్ సర్పంచ్ గా కోదాటి సాయికిరణ్ (కాంగ్రెస్), సాంబయ్య పల్లి సర్పంచ్ గా గుడికందుల భాగ్యలక్ష్మి ¿మ (కాంగ్రెస్), నీరుకుల్లా సర్పంచ్ కంపెల్లి సతీష్ (కాంగ్రెస్), గట్టపెల్లి సర్పంచ్ గా గుండేటి దేవేందర్ (కాంగ్రెస్) కాట్నపల్లి సర్పంచిగా ఓగుల పూజ (కాంగ్రెస్)లు గెలుపొందగా బి ఆర్ఎస్ కు చెందిన సర్పంచ్ అభ్యర్థులుగా రేగడి మద్దికుంట బోయిని లావణ్య (బిఆర్ఎస్), కదంబాపూర్ సర్పంచిగా కర్రె గట్టయ్య (బి.ఆర్.ఎస్), సుద్దాల సర్పంచ్గా ఒజ్జ సంపత్ (బి ఆర్ ఎస్), ఐత్రాశె పల్లి సర్పంచ్ గా దీకొండ భూమేష్ (బి ఆర్ ఎస్), మంచిరా మీ సర్పంచ్ గా ఉప్పు లక్ష్మి ¿మ (బి.ఆర్.ఎస్), కొదురుపాక సర్పంచ్ గా సట్టు ఉత్తమ కుమారి (బి ఆర్ ఎస్), కందునూరిపల్లి సర్పంచ్ గా చొప్పరి శైలజ (బి ఆర్ ఎస్), దుబ్బ పల్లి సర్పంచ్ గా ఉమ్మెత్తల శోభ (బి.ఆర్.ఎస్) నారాయణపూర్ సర్పంచ్ గా గుడుగుల సతీష్ (బి ఆర్ ఎస్) లు గెలుపొందారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు 13 మంది గెలుపొందగా, బి ఆర్ఎస్ కు చెందిన పదిమంది సర్పంచ్ అభ్యర్థులు గెలుపొందారు.

పిసిపిఎన్‌డిటి అడ్వైజరీ కమిటీ సమావేశం

పెద్దపల్లి, ప్రభాతవార్త:

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో పిసిపిఎన్‌డిటి అడ్వైజరి కమిటి సమావేశంను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వి.వాణిశ్రీ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో 33 స్కానింగ్ కేంద్రాలు రిజిస్ట్రేషన్ అయినాయని అన్నారు. వీటిలో ప్రతి నెల 8 నుండి10 కేంద్రాలను తనిఖీ చేస్తూ, అన్నీ కేంద్రాలు తనిఖీ అయ్యేలా చూస్తున్నాం అని అన్నారు. ఈ నెల కూడా తనిఖీ నిర్వహించామని తెలిపారు. గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం ప్రకారం పుట్ట బోయే బిడ్డ ఆడ, మగ అని చెప్పడం నేరమని, లింగ నిర్ధారణ చేసిన వారికి, చేయమని అడిగిన వారికి మూడు సంవత్సరాల జైలు శిక్ష, రూ.10,000/ల జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ బి.శ్రీరాములు, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ శ్రీ నయన, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.రాకేష్, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు కె.రాజగోపాల్,జిల్లా మాస్ మీడియా ఉప అధికారి ఎస్.వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

భార్య కాపురానికి రావడం లేదని

వ్యక్తి ఆత్మహత్య

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

భార్య కాపురానికి రావడం లేదని విజయ్ నగర్ కు చెందిన ఆవుల రమేష్(50) ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గోదావరిఖని 1 వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం జరిగింది. వివరాలలోకి వెళితే...విజయ్ నగర్‌కు చెందిన ఆవుల లక్షి ¿మకి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉండగా ఆమె పెద్ద కుమారుడైన ఆవుల రమేష్‌తో ఉంటుంది. అయితే రమేష్‌కు ఆమె భార్యతో గత కొంత కాలంగా విభేదాలు ఉండటంతో ఆమె వేరుగా ఉంటుంది. ఐతే భార్య దూరంగా ఉండటంతో మద్యానికి బానిసై, మనస్తాపానికి గురైన ఆవుల రమేష్ ఇంట్లో ఎవరూ లేని సమయంలో వంట గదిలో లుంగీతో ఫ్యాన్‌కు ఉరివేసుకోని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని తల్లి లక్షి ¿మ ఫిర్యాదు మేరకు వన్ టౌన్ ఏఎస్ఐ వెంకటేశ్వర బాబు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

నవాబుపేట కాంగ్రెస్
గ్రామ శాఖ అధ్యక్షుడిగా సాయికృష్ణ.

చిట్యాల, డిసెంబర్ 17 ప్రభాతవార్త:

మండలంలోని నవాబుపేట గ్రామంలో కాంగ్రెస్ గ్రామస్థాయి సమావేశం బుధవారం జరిగింది. కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి ముఖిరాల మధు వంశీకృష్ణ, గ్రామ శాఖ ఇన్చార్జి చిలుకల రాజ కొమురయ్య , మాజీ సర్పంచ్ కసిరెడ్డి సాయి సుధా రత్నాకర్ రెడ్డి లు హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. అనంతరం గ్రామ శాఖ అధ్యక్షుడిగా మోతుకూరి సాయి కృష్ణ ను ఏకగ్రీవంగా నియమించారు.

ధర్మపురి మండలంలో పంచాయతీ ఎన్నికలు ప్రశాంతం

ధర్మపురి,ప్రభాతవార్త.

మూడో విడత పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ధర్మపురి మండలంలోని 25 గ్రామాల్లో పంచాయతీ ఎన్నికలు బుధవారం ప్రశాంతంగా ముగిసాయి. ఎన్నికలకు ముందే మండలంలో మూడు గ్రామాల్లో గ్రామ సర్పంచ్ అభ్యర్థులు ఏకగ్రీవంగా విజయం సాధించగా, ఆయా గ్రామాల్లోని వార్డు సభ్యులతోపాటు మిగతా 22 గ్రామాల్లో సర్పంచ్,వార్డు సభ్యులకు ఎన్నికలు నిర్వహించారు. ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభించగా, మధ్యాహ్నం ఒంటిగంట వరకు ముగిసింది. అన్ని గ్రామాల్లో ఓటర్లు ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వృద్ధులు సైతం చేతి కర్ర సహాయంతో పోలింగ్ కేంద్రాల వద్దకు వెళ్లి తమ ఓటు హక్కును వినియోగించుకోగా, నడవలేని వారిని తమ బంధువులు వీల్ చైర్ సహాయంతో పోలింగ్ కేంద్రాల వద్దకు తీసుకువెళ్లగా తమకు నచ్చిన అభ్యర్థులకు ఓటు వేశారు. అలాగే నూతనంగా ఓటు హక్కు లభించిన వారు ఉత్సాహంతో పోలింగ్ కేంద్రాలకు వెళ్లి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. రాయపట్నం గ్రామంలో అత్యధికంగా 87.26 శాతం పోలింగ్ నమోదు కాగా, గోవిందు పల్లె గ్రామంలో అత్యల్పంగా 61.24 శాతం పోలింగ్ నమోదయింది. ఇలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఉదయం వేళలో జైన గ్రామంలో గల పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి,పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. అలాగే జిల్లా ఎస్పీ సత్యప్రసాద్ రాయపట్నం గ్రామంలోని పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి, భద్రత పరమైన విషయాల గురించి పోలీస్ సిబ్బందిని ఆదేశించారు. జగిత్యాల డిఎస్పీ రఘు చందర్,స్థానిక సీఐ రాం నర్సింహారెడ్డి, ఎస్సైలు వివిధ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పోలింగ్ పూర్తయ్యాక మధ్యాహ్నం రెండు గంటలకు లెక్కింపు కార్యక్రమాన్ని ప్రారంభించిన అధికారులు ఫలితాలు ప్రకటించి, ఎన్నికల సామాగ్రితో తిరిగి ధర్మపురి పట్టణంలోని జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రం వద్దకు వచ్చారు. డిపిఓ రేవంత్ సమక్షంలో సంబంధిత అధికారులు వాటిని సేకరించారు. కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, ఇంచార్జ్ ఎంపీడీవో నరేష్, రాయికల్ ఎంపీడీవో చిరంజీవి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి మండలంలో నూతనంగా గెలుపొందిన సర్పంచులు వీరే

ధర్మపురి, ప్రభాతవార్త:

మూడో విడత పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ధర్మపురి మండలంలో బుధవారం నిర్వహించిన సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నిక పూర్తికాగానే 22 గ్రామాల సర్పంచ్ అభ్యర్థులతో పాటు అన్ని గ్రామాల్లోని వార్డు సభ్యుల విజయాన్ని అధికారులు ప్రకటించారు. ఎన్నికలకు ముందే మూడు గ్రామాల్లో సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే. 22 గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థులకు ఎన్నికల నిర్వహించగా, ఆక్సాయి పల్లె గ్రామ సర్పంచ్ గా ఏదుల మహేష్, దుబ్బుల గూడెంలో దస్తూరి రమ, గాదపెల్లిలో అల్పట్ల సురేష్,నాగారంలో చిరుముల లక్ష్మ, కోస్నూరుపల్లెలో ఎన్నం రమాదేవి, దమన్నపేటలో దండవేణి సత్తవ్వ, తీగల ధర్మారంలో పందిరి అశోక్, కమలాపూర్ లో కుమ్మరి తిరుపతి, బురుదేష్ పల్లెలో రేణు బుచ్చవ్వ, బూరుగుపల్లి లో గుర్రం రేఖ, మగ్గిడి ఎడపల్లిలో పత్తి లత, రామయ్య పల్లెలో కనకుంట్ల రవీందర్ రెడ్డి, తుమ్మెనాలలో తౌటు జగదీష్, గోవిందుపల్లెలో రాజారపు లలిత, రాజారంలో జెల్ల బుచ్చన్న, ఆరెపల్లిలో గుగ్గిళ్ళ మధుకర్, నేరెళ్లలో కాసారపు బాల గౌడ్, తిమ్మాపూర్ లో నలుమాసు పుష్పలత, రాయపట్నంలో రాందేని మొగిలి, దొంతపూర్ లో సుద్దాల స్వరూప, జైనలో గడ్డి లక్షి మ్మ, నక్కల పేటలో నల్లమల్లవ్వ లు విజయం సాధించారు. గెలుపొందిన అభ్యర్థులకు ఎన్నికల అధికారులు సర్టిఫికెట్లను అందించారు.

పెన్షనర్ భవన్లో లిఫ్టును ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జగిత్యాల జిల్లా పెన్షనర్స్ భవన్ లో అదనపు గది , నూతనంగా ఏర్పాటు చేసిన లిఫ్ట్ ను ప్రారంభోత్సవం చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అనంతరం పెన్షనర్స్ డే వేడుకల సందర్భంగా జగిత్యాల పట్టణ ఎస్వీఎల్ఆర్ గార్డెన్స్ లో పెన్షనర్స్ ను సత్కరించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ .ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కరబుజ రవీందర్,జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ కుమార్,కోశాధికారి గుండెటి గంగాధర్,నాయకులు బద్దం జగన్ మోహన్ రెడ్డి దుమాల రాజ్ కుమార్ శ్రీనివాస్ ప్రభాత్ సింగ్ ఠాగూర్ ప్రవీణ్ రావు,జిల్లా అర్బన్ యూనిట్ సభ్యులు,కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి వార్త

బుగ్గారం మండలంలో గెలుపొందిన సర్పంచులు

బుగ్గారం ప్రభాతవార్త:

బుగ్గారం మండలం లో సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులు, మద్దునూర్ గాలిపెల్లి భారతి, బుగ్గారం నక్క రాజవ్వ, సందయ్యపల్లె గాదె మహేష్, గంగాపూర్ రాయిళ్ళ శ్రీనివాస్, సిరికొండ పంచిత ధర్మరాజు, వెళ్గొండ నీలం నందిని, చిన్నాపూర్ గట్టు శారద, గోపులపూర్ బీర్పూర్ తిరుపతి, శేకళ్ల పర్సా రమేష్, యశ్వంత రావు పేట ఉరిమెట్ల లక్షి మ్మ తదితరుల గెలుపొందారు.

ఒంటరి దివ్యంగుడికి అంత్యక్రియలకు కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ పదివేల ఆర్థిక సహాయం

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:

కోరుట్ల పట్టణానికి చెందిన ఉద్యమ దివ్యాంగ నాయకుడు ఎండి ఫారుక్ అనారోగ్యంతో నిన్న రాత్రి జగిత్యాల సివిల్ హాస్పిటల్ లో మరణించడం జరిగింది జిల్లా సీనియర్ దివ్యాంగుల సహకారంతో జగిత్యాల జిల్లా సీనియర్ నాయకుల చొరవతో తక్షణసాయంగా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ఆర్థిక సహాయం అందించగా జగిత్యాల ఎమ్మెల్సీ యల్ రమణ సహకారంతో వైద్య సేవలు అందించి అంత్యక్రియల కార్యక్రమాలు జరిపించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా సంఘ సీనియర్ నాయకులు లంక దాసరి శ్రీనివాస్,అత్యంత చొరవ చూపిన అజ్గర్ మహమ్మద్ ఖాన్, వోద్నాల శ్రీనివాస్ కోరుట్ల, ఎండి ఫిరోజ్ ఇంతియాజ్ ,ఓం ప్రకాష్ ,తదితరులు పాల్గొన్నారు.

ఆఖరి విడుత పంచాయితీ పోరులో అంత ప్రశాంతం

-హుజురాబాద్ డివిజన్‌లో.. 86.42 శాతం పోలింగ్ నమోదు..

-పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సిపి గౌస్ అలం..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక పంచాయితీలకు మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించగా, కరీంనగర్ జిల్లా హుజురాబాద్ డివిజన్‌లో మూడోవ విడుత పోలింగ్‌లో భాగంగా 17వ తేది బుధవారం డివిజన్‌లోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, సైదాపూర్ మండలాల పరిధిలోని గ్రామ పంచాయితీలకు అధికార యంత్రాంగం ఎన్నికలు సజావుగా సాగడానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. ఉదయం 7గంటలకు ప్రారంభమైన పోలింగ్ ప్రక్రియ మధ్యాహ్నం ఒంటి గంట వరకు కొనసాగింది. అప్పటికి ఓట్లు వేయడానికి ఒంటిగంట తర్వాత క్యూలైన్‌లో ఉన్న ఓటర్‌లకు అధికారులు ఓటు వేసే సౌకర్యం కల్పించారు. మధ్యాహ్నం 2గంటల తర్వాత ఐదు మండలాల పరిధిలోని గ్రామాలలో వార్డుల వారిగా లెక్కింపు ప్రక్రియ ప్రారంభమైంది. అప్పటికే హుజురాబాద్ మండలంలో 85.94 శాతం పోలింగ్ నమోదు కాగా, జమ్మికుంట మండలంలో 85.72 శాతం నమోదైంది. వీణవంక మండలంలో 85.87 శాతం పోలింగ్ నమోదు కాగా, ఇల్లందకుంట మండలంలో 87.05 నమోదైంది. ఈ డివిజన్‌లో అత్యధికంగా సైదాపూర్ మండలంలో 87.85 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. ఉదయం నుండి సాయంత్రం కౌంటింగ్ వరకు ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా హుజురాబాద్ ఎసిపి వాసంశెట్టి మాధవి, సిఐలు కర్ణాకర్, పులి వెంకట్, రామకృష్ణ, లక్ష్మినారాయణలతోపాటు వందలాది మంది పోలీస్ స్పెషల్ పార్టీ బలగాలు గట్టి భద్రత ఏర్పాట్లు చేసారు. ఉదయం ప్రారంభమైన పోలింగ్ ప్రక్రియ 10గంటల వరకు ఎక్కడ చూసిన గ్రామాలలో పోలింగ్ కేంద్రాల ముందు ఓటర్లు బారులు తీరారు. పోటీలలో నిలబడ్డ అభ్యర్థులు ప్రచారం చేసుకోవడానికి ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు పోలీసులు పోలింగ్ కేంద్రానికి కొన్ని 100ల కిలోమీటర్ల దూరంలో పోలీసులు బార్డర్ గీతలు గీసారు. ఎక్కడ గుంపులు, గుంపులు లేకుండా పెట్రోలింగ్ పోలీసులు గ్రామాలలో గట్టి ప్రహారా నిర్వహించారు. హుజురాబాద్ డివిజన్‌లో జరిగిన పోలింగ్ ప్రక్రియను కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తుమ్మనపల్లి, మాచనపల్లి, జగయ్యపల్లి గ్రామాలలో పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి సంతృప్తి వ్యక్తం చేసారు. జిల్లా పోలీస్ కమీషనర్ గౌస్ అలం పెద్దపాపయ్యపల్లి, చెల్పూర్ ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న పోలీంగ్ ప్రక్రియను సునిశితంగా తిరిగి పరిశీలించారు. విధులలో ఉన్న పోలీస్ సిబ్బందికి సిపి గౌస్ అలం పలు సూచనలు చేసారు. హుజురాబాద్ మండలంలో రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు వెంకటేశ్వర్లు పలు కేంద్రాలను పరిశీలించారు. హుజురాబాద్ బిఆర్ఎస్ శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి తన స్వగ్రామం వీణవంకలో కుటుంబ సమేతంగా పోలింగ్ కేంద్రానికి హజరై ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇది ఇలా ఉండగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఓడితల ప్రణవ్ బాబు తన స్వగ్రామం సింగాపూర్ గ్రామంలో పోలింగ్ కేంద్రానికి చేరుకుని తన కుటుంబ సభ్యులతో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. గ్రామాలలో 80, 90 సంవత్సరాలు పైబడిన వృద్దులు వీల్ చైర్లలో పోలింగ్ కేంద్రాలకు చేరుకుని ఓటు హక్కు వినియోగించుకోగా, 18 సంవత్సరాలు నిండి కొత్తగా ఓటు హక్కు వినియోగించుకునే యువతి, యువకులు ఓటు హక్కు వినియోగించుకుని ఆనందం వ్యక్తం చేసారు.

మూడు దశల్లో సజావుగా పంచాయితీ ఎన్నికలు జరిగాయి.. కలెక్టర్

కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా మూడు దశల్లో జరిగిన పంచాయితీ ఎన్నికలు ప్రశాంత వాతవారణంలో నిర్వహించడం జరిగిందని, మొదటి, రెండోవ విడుత ఎన్నికల మాధిరిగానే చివరి విడుత గ్రామపంచాయితీ ఎన్నికల పోలింగ్ సజావుగా పూర్తయిందని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. మూడోవ విడుత పంచాయితీ ఎన్నికలలో భాగంగా జిల్లాలోని వి.సైదాపూర్ మండలం దుద్దనపల్లి, ఎలబోతారం, హుజురాబాద్ మండలంలోని తుమ్మనపల్లి, జమ్మికుంట మండలంలోని మాచనపల్లి, జగ్గయ్యపల్లి, జగ్గయ్యపల్లి గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను సందర్శించడం జరిగిందన్నారు. పోలింగ్ నిర్వహణను, ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ ఎన్నికల సిబ్బందికి తగు సూచనలు చేసారు. పోలింగ్ స్టేషన్ ఆవరణలో పోటీలో ఉన్న సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థుల జాబితాను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఓటర్ జాబితాలో ఓటర్ల క్రమసంఖ్య సరిచూసుకుని, ఓటింగ్ ప్రక్రియ నిర్వహించాలని ప్రొసైడింగ్ అధికారులకు కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. మూడోవ విడుత పోలింగ్‌లో 86.42 శాతం పోలింగ్ ఓట్లు పోలైయ్యాయని ఆమె తెలిపారు.

హుజురాబాద్ డివిజన్‌లో సర్పంచ్ విజేతలు వీరే..

హుజురాబాద్ అంబేద్కర్ నగర్ గ్రామ సర్పంచ్‌గా ఇమ్మడి దయాకర్ (కాంగ్రెస్), బొత్తలపల్లి గ్రామపంచాయితీ సర్పచ్‌గా బాషబోయిన శ్రీనివాస్ (బిజెపి), చెల్పూర్ గ్రామ పంచాయితీ సర్పంచ్‌గా వంతడుపుల కస్తూరి (కాంగ్రెస్), చిన్నపాపయ్యపల్లి సర్పంచ్‌గా చల్లూరి చిరంజీవి (స్వతంత్ర్య), ధర్మరాజుపల్లి గ్రామ సర్పంచ్‌గా కందాల శ్రీలత (బిఆర్ఎస్), జూపాక గ్రామపంచాయితీ సర్పంచ్‌గా తాళ్లపల్లి స్వప్న (బిఆర్ఎస్), కందుగుల గ్రామ సర్పంచ్ మహేష్ (బిజెపి), కనుకులగిద్దె గ్రామ సర్పంచ్‌గా మొలుగు సంధ్యరాణి (బిజెపి), కాట్రపల్లి గ్రామ సర్పంచ్‌గా పెరుమాండ్ల హైమ (కాంగ్రెస్), మాందాడిపల్లి గ్రామ సర్పంచ్‌గా వేల్పుల విజయ (కాంగ్రెస్), పెద్దపాపయ్యపల్లి గ్రామ సర్పంచ్‌గా కత్తుల రాజు (బిఆర్ఎస్), పొతిరెడ్డిపేట గ్రామ సర్పంచ్‌గా మంతెన సుమలత (బిజెపి), రాజపల్లి గ్రామ సర్పంచ్‌గా కట్కూరి మల్లారెడ్డి (బిఆర్ఎస్), రంగాపూర్ గ్రామ సర్పంచ్‌గా కుంట అరుణ (బిఆర్ఎస్), రాంపూర్ గ్రామ సర్పంచ్‌గా ముషం సంగీత, శాలపల్లి-ఇందిరాగర్ సర్పంచ్‌గా కొడిగూటి ప్రవీణ్ (స్వతంత్ర్య), సింగాపూర్ గ్రామ సర్పంచ్ కల్వ సంపత్ (కాంగ్రెస్), తుమ్మనపల్లి గ్రామ సర్పంచ్ అన్నాడి మాదవి (కాంగ్రెస్), వెంకట్రావ్‌పల్లి గ్రామ సర్పంచ్‌గా పత్తి వనజ (కాంగ్రెస్). ఇల్లందకుంట మండలంలోని ఇల్లందకుంట గ్రామ సర్పంచ్‌గా ధారా సురేష్ (స్వతంత్ర్య), వాగోడు రామన్నపల్లి సర్పంచ్‌గా అభ్యర్థి చింతం శ్రీలత రాంబాబు (బిఆర్ఎస్), గడ్డివానిపల్లి గ్రామ సర్పంచ్‌గా గడ్డి శ్రీనివాస్ (కాంగ్రెస్), మర్రివానిపల్లి గ్రామ సర్పంచ్‌గా మర్రి శ్రీనివాస్ (బిఆర్ఎస్), చిన్నకొమిటిపల్లి గ్రామ సర్పంచ్ మూడేళ్ల కుమారస్వామి (బిఆర్ఎస్ రెబల్), మల్లన్నపల్లి గ్రామ సర్పంచ్‌గా పసునూటి శ్రీనివాస్ (కాంగ్రెస్), వంతడుపుల గ్రామ సర్పంచ్‌గా సప్పి మాధవి రాజేష్ (స్వతంత్ర్య), లక్ష్మాజిపల్లి గ్రామ సర్పంచ్‌గా ముష్క రేణుక కుమార్ (కాంగ్రెస్), మల్యాల గ్రామ సర్పంచ్‌గా కొరకండ్ల స్వరూప శ్రీనివాస్ (కాంగ్రెస్), టేకుర్తి గ్రామ సర్పంచ్‌గా టివి శ్రీనివాస్ (బిజెపి), కనగర్తి గ్రామ సర్పంచ్‌గా రామంచ సంపత్ (బిజెపి), బూజునూర్ గ్రామ సర్పంచ్‌గా చర్లపల్లి శ్రీనివాస్ (బిఆర్ఎస్), రాచపల్లి గ్రామ సర్పంచ్‌గా బూస అశోక్ (బిఆర్ఎస్), సీతంపేట గ్రామ సర్పంచ్‌గా బక్కతట్ల లక్ష్మి (కాంగ్రెస్), పాతర్లపల్లి గ్రామ సర్పంచ్‌గా బైరెడ్డి రమణారెడ్డి (బిజెపి), శ్రీరాములపల్లి గ్రామ సర్పంచ్‌గా గుత్తికొండ రమ్య (కాంగ్రెస్), సిరిసేడు గ్రామ సర్పంచ్‌గా రేణుకుంట్ల శ్యామల (బిజెపి), జమ్మికుంట మండలంలోని అంకూషాపూర్ గ్రామ సర్పంచ్‌గా కౌడి కుమారస్వామి (బిజెపి), బిజిగిరిషరీఫ్ గ్రామ సర్పంచ్‌గా రాచపల్లి వనజ (బిఆర్ఎస్), జగ్గయ్యపల్లి గ్రామ సర్పంచ్‌గా గట్టు హేమలత (బిజెపి), కోరపల్లి గ్రామ సర్పంచ్‌గా పల్లె రవికుమార్ (స్వతంత్ర్య), మాచనపల్లి గ్రామ సర్పంచ్‌గా పర్లపల్లి విజయ్ (కాంగ్రెస్), మడిపల్లి గ్రామ సర్పంచ్‌గా పసుల తిరుమల (కాంగ్రెస్), నాగారం గ్రామ సర్పంచ్‌గా కటకం మమత (కాంగ్రెస్), నాగంపేట గ్రామ సర్పంచ్‌గా కప్పల పోచయ్య (బిజెపి), నగురం గ్రామ సర్పంచ్‌గా కవ్వంపల్లి సంపత్ (స్వతంత్ర్యం), పాపయ్యపల్లి గ్రామ సర్పంచ్‌గా శాయంపేట నిర్మల (బిజెపి), పాపక్కపల్లి గ్రామ సర్పంచ్‌గా గాజినేని లక్ష్మి (బిజెపి), పెద్దంపల్లి గ్రామ సర్పంచ్‌గా ఎగిత పద్మ (బిఆర్ఎస్), సైదాబాద్ గ్రామ సర్పంచ్‌గా రాజారం (స్వంతత్ర్య), శంభునిపల్లి గ్రామ సర్పంచ్‌గా రాచపల్లి కోమల, శాయంపేట గ్రామ సర్పంచ్‌గా మడికొండ సురేందర్ రావు (బిఆర్ఎస్), తనుగుల గ్రామ సర్పంచ్‌గా జక్కె కిరణ్ (కాంగ్రెస్), వావిలాల గ్రామ సర్పంచ్‌గా కొండ అర్జున్ (బిఆర్ఎస్), వెంకటేశ్వర్లపల్లి గ్రామ సర్పంచ్‌గా పొల్సాని పద్మ (బిఆర్ఎస్), విలాసాగర్ గ్రామ సర్పంచ్‌గా గరిగంటి శ్రీకాంత్ (బిజెపి), వీణవంక మండలంలో వీణవంక గ్రామ సర్పంచ్‌గా దాసారపు సరోజన (బిఆర్ఎస్), శ్రీరాములపేట గ్రామ సర్పంచ్‌గా మ్యాడగోన తిరుపతి (బిఆర్ఎస్), రామకృష్ణపూర్ గ్రామ సర్పంచ్‌గా దూడపాక శ్రీవేణి (స్వతంత్ర్య), లస్మక్కపల్లి గ్రామ సర్పంచ్‌గా గెల్లు శ్రీనివాస్ (కాంగ్రెస్), బ్రాహ్మణపల్లి గ్రామ సర్పంచ్‌గా మండల కుమార్ (బిఆర్ఎస్), నర్సింహులపల్లి గ్రామ సర్పంచ్‌గా ఎరబాటి మాదాజీ (కాంగ్రెస్), మల్లారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్‌గా కొలిపాక రజిత (బిజెపి), కనపర్తి గ్రామ సర్పంచ్‌గా మహాకల ఉమ (బిఆర్ఎస్), కొండపాక గ్రామ సర్పంచ్‌గా దాట్ల వీరస్వామి (బిజెపి), హిమ్మత్‌నగర్ గ్రామ సర్పంచ్‌గా జడల శ్రీకాంత్ (కాంగ్రెస్), పోతిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్‌గా గజ్జెల మొగిలయ్య (బిఆర్ఎస్), కిష్టంపేట గ్రామ సర్పంచ్‌గా అప్పాల తిరుమల (కాంగ్రెస్), ఇప్పలపల్లి గ్రామ సర్పంచ్‌గా మెతుకు కొమాల్‌రెడ్డి (బిఆర్ఎస్), ఎలాబాక గ్రామ సర్పంచ్‌గా నల్లగోని సరోజన (బిజెపి), నర్సింగాపూర్ గ్రామ సర్పంచ్‌గా జడల రమేష్ (బిఆర్ఎస్), వల్భాపూర్ గ్రామ సర్పంచ్‌గా అండె శ్రీమతి (కాంగ్రెస్), రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్‌గా కర్ర విజయ (కాంగ్రెస్), కోర్కల్ గ్రామ సర్పంచ్‌గా పూదరి రమ్యకృష్ణ(స్వతంత్ర్య), మామిడాలపల్లి గ్రామ సర్పంచ్‌గా రామోజు చంద్రమౌలి (కాంగ్రెస్), దేశాయిపల్లి గ్రామ సర్పంచ్‌గా యాసర్ల శ్రీనివాస్ (బిజపి), బొంతుపల్లి గ్రామ సర్పంచ్‌గా బావు సంపత్ (బిఆర్ఎస్), బేతిగల్ గ్రామ సర్పంచ్‌గా చొప్పరి సారమ్మ (బిజెపి), గంగారం గ్రామ సర్పంచ్‌గా తనుకు సంధ్య (బిజెపి), చల్లూర్ గ్రామ సర్పంచ్‌గా రామిడి సంపత్‌రెడ్డి (బిఆర్ఎస్), ఘన్ముకుల గ్రామ సర్పంచ్‌గా గాజుల శంకర్ (బిఆర్ఎస్)లు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారుల వెల్లడించారు.

ఖ

కౌన్ బనేగా మల్యాల ఉప సర్పంచ్...!?

◆వాయిదా పడ్డ ఉప సర్పంచ్ ఎన్నికకు ఈసీ గ్రీన్ సిగ్నల్ ◆నేడు 10:30కి ఎన్నికకు ముహూర్తం ◆సీటు కైవసంకు పార్టీల ఎత్తులు

మల్యాల ,ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లాలోనే అతిపెద్ద మేజర్ పంచాయతీ మల్యాలలో ఈనెల 14న జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ఉపసర్పంచ్ ఎన్నిక వాయిదా పడగా, మరుసటి రోజు కూడా ఎన్నికకు నోటీసులు ఇచ్చినా కూడా సభ్యులు ఎవరు హాజరు కాకపోవడంతో వాయిదా వేశారు, దీంతో ఉప సర్పంచ్ ఎన్నిక వాయిదాపై ఎన్నికల కమిషన్‌కి సంబంధిత అధికారులు నివేదిక అందించగా, స్పందించిన ఎలక్షన్ కమిషన్ ఉప ఎన్నిక నిర్వహణ పై క్లారిటీ ఇచ్చింది, ఈ మేరకు ఎన్నికల కమిషన్ జిల్లా ,మండల అధికారులకు ఉత్తర్వులు జారీ చేసింది, దీంతో మల్యాల పంచాయతీ ఉప సర్పంచ్ ఎన్నిక మూడోసారి నిర్వహించనున్నారు, ఎన్నికల అథారిటీ ఆదేశాల ప్రకారం ఈనెల 18న గురువారం ఉదయం 10:30 కి నిర్వహించాలని పేర్కొన డంతో ఈ మేరకు గ్రామపంచాయతీలో నిర్వహించే ఉప సర్పంచ్ ఎన్నికకు సభ్యులు సకాలంలో హాజరు కావలసిందిగా మల్యాల ఈవో శ్రీకాంత్ కొత్తగా ఎన్నికైన వార్డు సభ్యులకు బుధవారం నోటీసులను అందజేశారు అందజేశారు, ఇదిలా ఉండగా,సర్పంచ్,వార్డు స్థానాలకు కాంగ్రెస్, బిజెపి,బిఆర్ఎస్ అభ్యర్థులు పోటీ చేయగా, బిజెపికి చెందిన బొట్ల జయ సర్పంచ్ గా గెలిచింది, పంచాయతీలో 16 వార్డు స్థానాలకు గాను కాంగ్రెస్ 6, బిజెపి.5,బిఆర్ ఎస్ 4 స్వతంత్ర 1 అభ్యర్థులు వార్డు సభ్యులుగా ఎన్నిక కాగా, ఉప సర్పంచ్ పదవికి 9 మంది మెజార్టీ సభ్యులు కావలసి ఉండగా, ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ఎన్నిక వాయిదా పడగా, ఈ పదవి కోసం మూడు పార్టీలకు చెందిన సభ్యులు పోటీ పడుతున్నారు, ఉప సర్పంచ్ సీటు తమకే దక్కాలని మద్దతు కోసం ఆయా పార్టీలు వ్యూహాలు పన్నుతున్నారు, పదవి ఏ పార్టీకి ,ఎవరికి దక్కుతుందో నేడు తేలనుంది, ఆయా పార్టీలు అభ్యర్థి ఎంపికపై కసరత్తులు చేస్తున్నారు,